VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
:91(40) 27626184, 27674037
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com
QEAC No. E334

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 6 సంచిక: 04, పేజీలు - 08
ఆదివారం, జూన్ 28, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD



Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## బులియన్ మార్కెట్‌లోకి 'మేడ్ ఇన్ జొన్నగిరి' గోల్డ్ బిస్కెట్లు

- ఏపీ మ్యాప్‌తో సరికొత్తగా కర్నూలు స్వచ్ఛమైన బంగారం!



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ బులియన్ మార్కెట్ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం ప్రారంభమయింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి లోని మైనింగ్ ప్రాజెక్ట్ నుండి లభించిన దేశీయ స్వచ్ఛమైన బంగారం ఇప్పుడు వాణిజ్యపరంగా మార్కెట్లోకి అడుగుపెట్టింది. మేడ్ ఇన్ జొన్నగిరి బ్రాండ్ పేరుతో విడుదలైన

2లో..

# తెలంగాణలో కొత్త పార్టీల జోరు

- కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన స్పీడ్
- రేవంత్ రెడ్డి, హరీష్ రావులపై పొలిటికల్ రూమర్స్!

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయం ఎప్పుడూ హైపర్ యాక్టివ్. ఇక్కడ వర్గ రాజకీయాలు , సెంటిమెంట్లు, సరికొత్త పొలిటికల్ ఈక్వేషన్లు క్షణాల వ్యవధిలో మారిపోతుంటాయి. అందుకే వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో మరికొన్ని కొత్త రాజకీయ పార్టీలు పుట్టుకురాబోతున్నాయా? అనే ఆసక్తికర చర్చ బలంగా నడుస్తోంది. తెలంగాణ నేలపై కొత్త పార్టీల పేరుతో రకరకాల ఊహాగానాలు, పుకార్లు షికారు చేయడం కొత్తేమీ కాకపోయినప్పటికీ ప్రస్తుతం వినిపిస్తున్న సమీకరణాలు మాత్రం రాజకీయ విశ్లేషకులను సైతం ఆలోచనలో పడేస్తున్నాయి.

### కవిత సొంత కుంపటి టీఆర్ఎస్

రాష్ట్ర రాజకీయాల్లో ఈ మధ్య కాలంలో




చోటుచేసుకున్న అతిపెద్ద సంచలనం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సరికొత్త ప్రాంతీయ శక్తిగా అవతరించడం. గతంలో భారత్ రాష్ట్ర సమితి లో ఉన్న ఆమె ఆ పార్టీ నుండి బయటకు వచ్చి, తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రక్షణ సేన అనే కొత్త పార్టీని స్థాపించారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈ పేరుకు ఆమోదం తెలపడం, దానికి షార్ట్‌కట్‌గా పాత సెంటిమెంట్ పేరు టీఆర్ఎస్ కలిసిరావడంతో కవిత గ్రౌండ్ లెవెల్‌లో దూసుకుపోతున్నారు.

2లో..

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

- ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన అమిత్ షా



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు. గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు

2లో..

# తెలంగాణ బీజేపీకి చికిత్స

- నేరుగా రంగంలోకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కేంద్రంగా బీజేపీ ఆపరేషన్ ప్రారంభించింది. పార్టీలో నెలకున్న పరిస్థితుల పైన పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన నాయకత్వం ముందుగా చికిత్స ప్రారంభించింది. ఇందు కోసం కీలక నేతలు రంగంలోకి దిగుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతోంది. కీలక సమావేశాలకు సిద్దమైంది. కాంగ్రెస్- బీఆర్ఎస్ కు ధీటుగా కొత్తగా వ్యూహాలను సిద్దం చేస్తోంది. దీంతో, వచ్చే మూడు రోజులు పార్టీలో చోటు చేసుకునే పరిణామాలు కీలకంగా మారనున్నాయి. తెలంగాణ లో బీజేపీ ఆపరేషన్ ప్రారంభించింది. ముందుగా పార్టీని చక్కదిద్దాలని డిసైడ్ అయింది. కేంద్ర కేబినెట్ లోనూ భవిష్యత్ వ్యూహాలకు తగినట్లుగానే తెలంగాణ నుంచి మార్పు లు - చేర్పులు చేస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీహార్ - పశ్చిమ బెంగాల్ మోడల్ ను అమలు చేయాలని డిసైడ్ అయింది. అందులో భాగంగా ప్రధాని మోదీ ఇటీవలే రాష్ట్ర పర్యటనకు వచ్చి వెళ్లగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నేడు రాష్ట్రానికి రానున్నారు. పార్టీ బలోపేతం, నాయకుల మధ్య సమన్వయం పెంచటం, త్వరలో జరిగే నాలుగు మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన మూడు రోజులపాటు

2లో..

## అక్కచెల్లెమ్మల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు

- స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారన్న జగన్



అమరావతి (ప్రశ్న న్యూస్) గవర్నమెంటు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు, వీరిలో చాలామంది ఉన్నారని

2లో..

# నేనే అందరి కంటే పెద్ద జెన్ జీ

## - నాకంటే ఇన్నోవేటివ్‌గా ఎవరూ ఆలోచించరు




- కిష్టంశెట్టిపల్లెలో 'సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్'ను ప్రారంభించిన చంద్రబాబు
- ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలుకు నిర్ణయం
- ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ రికార్డులతో సమగ్ర ఆరోగ్య పర్యవేక్షణ
- కాలర్ ఎగరేసేలా అమరావతి నిర్మాణం ఉంటుందని స్పష్టీకరణ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** జెన్ జీ.. ఈ మధ్యకాలంలో బాగా వినిపిస్తున్న మాట. మరీ ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ పుట్టుకొచ్చిన తర్వాత జెన్ జీ గురించి పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని జెన్ జీ తరానికి సీఎం చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. తానే అందరికంటే పెద్ద జెన్ జీ అని చెప్పిన చంద్రబాబు అందరూ ఏఐ టెక్నాలజీ నేర్చుకుని ఇన్నోవేటివ్‌గా ఆలోచిస్తే వారి బంగారు భవిష్యత్తుకు దారి చూపిస్తానని అన్నారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా కిష్టంశెట్టిపల్లిలో చంద్రబాబు పర్యటించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు మార్కాపురం జిల్లాను ఏర్పాటుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు."యువత ఎక్కువగా ఉండే దేశం భారతదేశం. నేనెప్పుడూ యువతరం గురించే ఆలోచిస్తా. ఇప్పుడు జెన్ జీ అంటున్నారు. నేనే అందరికంటే పెద్ద జెన్ జీ. ఎప్పుడు ఇన్నోవేటివ్‌గా ఆలోచిస్తా. 40 ఏళ్ల తర్వాత ఏం జరుగుతుందనేదీ ఇప్పుడే ఆలోచిస్తా. 30 ఏళ్ల కిందట హైదరాబాద్‌కు ఐటీ తెచ్చా. అప్పుడు ఎవరికీ అర్థం కాలేదు. నన్ను ఎగతాళి చేశారు. ఈ రోజు ఆ ఐటీ అందరికీ ఆదాయాన్ని పెంచే మార్గం చూపించింది. ఇప్పుడు ఏఐ, క్వాంటం వ్యాలీ, డేటా సెంటర్లు వస్తున్నాయి,

2లో..

# 'సర్'ను సీరియస్‌గా తీసుకోండి

- మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్
- కార్యకర్తలు కదం తొక్కితే బీఆర్ఎస్‌కే మెజార్టీ వస్తుందని వెల్లడి
- రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ పర్యటనలో మేఘాలయ సీఎం సంగ్మా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఇంత అద్భుతంగా ఎలా నిర్మించారని ఆశ్చర్యపోయాని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ లాంటి గొప్ప నాయకుల నుంచి మాలాంటి నేతలు చాలా నేర్చుకోవాలి అన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ తరలివచ్చిన కార్యకర్తల జోష్ చూస్తుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమైపోయిందని, కేసీఆర్ మళ్లీ సీఎం అయిపోయిన భావన కలుగుతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

మహేశ్వరంలో మరోసారి సబితా ఇంద్రారెడ్డి గెలుపు తథ్యమని తేలిపోయిందని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ బంగాళాఖాతంలో కలవడం, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ నలుదిశలా ఒకటే నినాదం మారుమోగుతోందని, అదే "కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలె" అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో వికాసం పోయి కేవలం విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలాయని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ కిట్ పోయి కరెంటు కోతల కాలం వచ్చిందని, రైతుబంధు పోయి రాహుల్ బంధు వచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు పాతర వేసి, కుంభకోణాల జాతర నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు.

2లో..

# ఎన్నికల తర్వాతే ఆర్టీసీ విలీనం

- మంత్రి పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చి చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసే ప్రక్రియపై ముమ్మరంగా కసరత్తు చేశామని స్పష్టం చేసిన మంత్రి పొన్నం విలీనం తర్వాత ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేస్తున్నట్లు వివరించారు. ఏపీ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం అయిన తర్వాత ఇబ్బందులు వచ్చాయని అలాంటివి మన దగ్గర రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే కొంతమంది కార్మిక సంఘాల నేతలు నిజాలను వక్రీకరించి ఆర్టీసీ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

2లో..

# తెలంగాణలో పెరుగుతున్న పులులు

- అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 42 పులుల గుర్తింపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పులుల సంరక్షణకు చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని అర్థం అవుతోంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీఈ) 2026 సర్వేలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో మొత్తం 42 పులులను గుర్తించినట్లు అటవీ శాఖ ప్రాథమిక నివేదిక వెల్లడించింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో గుర్తించిన 42 పులుల్లో 18 ఆడ పులులు, 14 మగ పులులు, 2 సబ్ అడల్ట్స్, 8 పులి పిల్లలు ఉన్నాయని తెలుస్తోంది. 2,611 చదరపు కిలోమీటర్ల అడవిలో 2,240 కెమెరా ట్రాప్‌లతో 8 నెలలపాటు సర్వే నిర్వహించారు. పులి పిల్లల ఉనికి ఎక్కువగా కనిపించడం సంతానోత్పత్తి విజయానికి సంకేతమని అధికారులు తెలిపారు. ఈ సర్వే పులుల సంరక్షణకు కీలకమైన శాస్త్రీయ సమాచారాన్ని అందించనుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 2025 నవంబర్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు మొత్తం

2లో..

## 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' పై ట్రంప్ ట్వీట్!

- సంచలన గౌరవంపై నెట్టింట ఇంట్రెస్టింగ్ పోస్ట్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న మెయిన్ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ అవెన్యూగా నామకరణం చేస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అమెరికా రాయబారి సెర్గియో గోర్ కలిసి ఇటీవల డొనాల్డ్ ట్రంప్ అవెన్యూను ప్రారంభించారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయానికి

2లో..

## అఫ్గానిస్తాన్‌లో 6.2 తీవ్రతతో భారీ భూకంపం

- కాశ్మీర్ నుంచి ఢిల్లీ వరకు కంపించిన భూమి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అఫ్గానిస్తాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంప కేంద్రం అఫ్గానిస్తాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో ఉందని గుర్తించారు. అఫ్గానిస్తాన్‌లో రిక్టర్ స్కేలుపై 6.2 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. భారత్‌లోనూ పలు రాష్ట్రాల్లో భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. శనివారం రాత్రి 7 గంటల 4 నిమిషాల 52 సెకన్ల సమయంలో ఈ ప్రకంపనలు వచ్చాయి.

2లో..

# బులియన్ మార్కెట్‌లోకి 'మేడ్ ఇన్ జొన్నగిరి' గోల్డ్ బిస్కెట్లు

ఈ బంగారు బిస్కెట్లు ప్రస్తుతం కర్నూలు నగరంలోని ప్రముఖ జ్యువెలరీ దుకాణాల్లో వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ చారిత్రాత్మక పరిణామంతో దేశంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే ప్రాంతాల జాబితాలో రాయలసీమ గడ్డ సగర్వంగా నిలిచింది. జొన్నగిరి గనుల నుండి వెలికితీసి, అత్యాధునిక సాంకేతికతతో శుద్ధి చేసిన ఈ బంగారు బిస్కెట్లపై ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ అధికారిక భౌగోళిక పటాన్ని ముద్రించారు. దాదాపు 99.9% 24 క్యారెట్ల అత్యంత స్వచ్ఛతతో కూడిన ఈ బిస్కెట్లు బులియన్ వ్యాపారుల వద్దకు వచ్చాయి. రాష్ట్రంలోనే తయారైన తొలి అధికారిక బ్రాండ్ బంగారం కావడంతో పాటు, దానిపై ఏపీ మ్యాప్ ఉండటం స్థానిక వినియోగదారులను, వ్యాపారులను ఎంతగానో ఆకర్షిస్తోంది. జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంయుక్తంగా జొన్నగిరిలో ఈ ప్రతిష్టాత్మక గోల్డ్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తున్నాయి. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బంగారు గనిగా గుర్తింపు పొందిన ఈ ప్రాజెక్ట్ కోసం అత్యాధునిక ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా ఇక్కడే ఏర్పాటు చేశారు. టన్నుల కొద్దీ బంగారు శిలలను సేకరించి క్రషింగ్ చేయడం ద్వారా ప్రతిరోజూ ఇక్కడ అధిక నాణ్యత కలిగిన ప్యూర్ గోల్డ్ ఉత్పత్తి అవుతోంది. రాబోయే రోజుల్లో ఈ ప్లాంట్ పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకుంటే దేశీయ బంగారు అవసరాలను తీర్చడంలో ఏపీ కీలక పాత్ర పోషించనుంది. జొన్నగిరి బంగారం మార్కెట్లోకి రావడం వల్ల కర్నూలు జిల్లా పారిశ్రామిక రంగానికి పెద్ద ఊపు లభించినట్లయింది. ఈ మైనింగ్ పరిశ్రమ ద్వారా ఇప్పటికే వేలాది మంది స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించాయి. రాయలసీమ అంటే కేవలం కరువు ప్రాంతం మాత్రమే కాదు, వజ్రాలు, బంగారు గనుల నిలయమని ఈ ప్రాజెక్ట్ మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో ఈ మేడ్ ఇన్ జొన్నగిరి బ్రాండ్ బంగారం దేశీయ అవసరాల్ని కొంత మేర తీర్చనుంది. ఈ మైనింగ్ ప్రాజెక్టులో ప్రస్తుతం మొదటి దశ కింద 600 ఎకరాల్లో తవ్వకాలు సాగుతున్నాయి. తొలి పూర్తి ఆర్థిక సంవత్సరంలో దాదాపు 400 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశ విస్తరణ ప్లాంట్ కూడా పూర్తయితే, ఈ వార్షిక ఉత్పత్తి క్రమంగా 900 కిలోల నుంచి రెండు టన్నుల వరకు పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం లభ్యత పరిమితంగానే ఉన్నా, రానున్న రోజుల్లో పూర్తి స్థాయి సామర్థ్యంతో ఈ ప్లాంట్ పనిచేయనుంది. భారతదేశం ప్రస్తుతం ముడి చమురు తర్వాత అత్యధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు పెడుతున్నది బంగారం దిగుమతుల కోసమే. ఏటా మన దేశం సుమారు 700 నుంచి 800 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. దేశీయంగా లభ్యత పెరగడం ద్వారా ఎంతో కొంత విదేశీ మారక ద్రవ్యం ఆదా అయి, దేశ ఆర్థిక భద్రతకు మేలు జరుగుతుంది. ఇక్కడ లభించే బంగారంతో స్థానికంగానే జ్యువెలరీ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల స్థానిక యువతకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి లభించనుంది.

# తెలంగాణలో కొత్త పార్టీల జోరు

ప్రస్తుతం ఆమె నిరుద్యోగ సమస్యలు, స్థానికత–ముల్కీ నిబంధనలపై గళమెత్తుతూ, పార్టీ జెండా పండుగలు నిర్వహిస్తూ క్యాడర్‌లో సరికొత్త జోష్ నింపుతున్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని ఆమె ధీమా వ్యక్తం చేస్తుండటంతో గులాబీ బాస్‌కు గట్టి పోటీ తప్పేలా లేదు.

### రేవంత్ రెడ్డి, హరీష్ రావులపై ఆగని సొంత పార్టీ ప్రచారాలు!

ఈ పొలిటికల్ రూమర్స్, కొత్త పార్టీల జాబితాలో చివరికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేరును కూడా కొందరు వదిలిపెట్టడం లేదు. కాంగ్రెస్ హైకమాండ్‌తో భవిష్యత్తులో వచ్చే వ్యూహాత్మక మార్పులు, అంతర్గత విభేదాల కారణంగా రేవంత్ రెడ్డి సొంతంగా ప్రాంతీయ పార్టీ పెడతారంటూ కొన్ని శక్తులు ప్రచారం చేస్తున్నాయి. మరోవైపు, బీఆర్ఎస్‌లో ట్రబుల్ షూటర్‌గా పేరు తెచ్చుకున్న టి. హరీష్ రావు కూడా భవిష్యత్తులో గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయాలు, కేటీఆర్ నాయకత్వానికి ప్రత్యామ్నాయంగా సొంత కుంపటి పెట్టుకుంటారనే టాక్ ఎప్పటి నుంచో నడుస్తోంది. ఈ ఇద్దరు అగ్రనేతలు ఇలాంటి ప్రచారాలను కొట్టిపారేస్తున్నప్పటికీ, వచ్చే ఎన్నికల నాటికి ప్రభావం చూపే మరికొన్ని శక్తులు రంగంలోకి రావొచ్చన్న పుకార్లు మాత్రం ఆగడం లేదు.

### తెలంగాణలో జనసేన మార్క్ ప్లాన్.. టీడీపీ, వైసీపీ దూరం!

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో తిరుగులేని పవర్‌తో దూసుకుపోతున్న పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఇప్పుడు తెలంగాణలోనూ గట్టిగా పాగా వేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధితో పాటు ఆంధ్రా సరిహద్దు జిల్లాలు, ఖమ్మం, నల్గొండ ప్రాంతాల్లో జనసేనను బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అయితే, ఏపీలో అధికారంలో ఉన్న తెలుగుదేశం కానీ , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గానీ తెలంగాణ రాజకీయాలకు దాదాపు దూరంగానే ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ లాంటి జాతీయ పార్టీలు ఒకవైపు, క్షేత్రస్థాయిలో బలమైన నెట్‌వర్క్ ఉన్న ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ మరోవైపు ప్రధాన శక్తులుగా ఉన్నాయి. వీటితో పాటు సాంప్రదాయకంగా ఎంతో కొంత బలం ఉనన కమ్యూనిస్టులకు కొన్ని జిల్లాల్లో ఇప్పటికీ గట్టి క్యాడర్, స్థిరమైన ఓటు బ్యాంక్ ఉంది. అయితే, ఇప్పుడు కవిత నేతృత్వంలోని తెలంగాణ రక్షణ సేన కూడా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్తుండటంతో ఓట్ల చీలిక ఏ పార్టీని ముంచుతుందనేది ఆసక్తికరంగా మారింది. మారుతున్న ఓటర్ల మైండ్‌సెట్‌ను బట్టి ఈ పార్టీల పొత్తులు ఎప్పటికప్పుడు మారే అవకాశం ఉంది.

### వ్యాపార, సామాజిక వర్గాల వెనుక నడుస్తున్న సరికొత్త స్కెచ్!

కేవలం రేవంత్ రెడ్డి, హరీష్ రావుల పేర్లే కాకుండా, రాష్ట్రంలోని కొన్ని బలమైన సామాజిక వర్గాలు, రియల్ ఎస్టేట్, వ్యాపార దిగ్గజాల అండదండలతో తెరవెనుక మరికొన్ని కొత్త చిన్న పార్టీల రిజిస్ట్రేషన్ ప్రక్రియలు జరుగుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లపై అసంతృప్తిగా ఉన్న ఓటర్లను ఆకర్షించేందుకు, ముఖ్యంగా యూత్ అండ్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల సాయంతో కొత్త పొలిటికల్ బ్రాండ్లను మార్కెట్లోకి తెచ్చేందుకు కొందరు స్కెచ్ వేస్తున్నారు. కవిత పెట్టిన టీఆర్ఎస్ తరహాలోనే భవిష్యత్తులో మరికొన్ని ప్రాంతీయ శక్తులు పుట్టుకొస్తే తెలంగాణ రాజకీయం మరింత రసవత్తరంగా మారడం ఖాయం.

# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్–సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# తెలంగాణ బీజేపీకి చికిత్స

రాష్ట్ర నేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు. త్వరలో జరిగే జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి, వరంగల్ మున్సిపల్ ఎన్నికలను బీజేపీ సీరియస్ గా భావిస్తోంది. ఎప్పుడు వచ్చినా సత్తా చాటేలా రాష్ట్ర నేతలకు దిశా నిర్దేశం చేయనున్నారు.

### పార్టీ నేతలకు దిశానిర్దేశం

కాగా, రాష్ట్ర పార్టీలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దాలని నాయకత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు మార్గాల ద్వారా పార్టీలో పరిస్థితుల పైన నివేదికలు తెప్పించుకుంది. ఢిల్లీకి పిలిపించి రాష్ట్ర నేతలకు మార్గనిర్దేశం చేసినా మార్పు రాకపోవటంతో ఇక చర్యలు తప్పవని చెబుతున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది నాయకులు పెద్ద పదవుల్లో ఉన్నా క్రియాశీలంగా పనిచేయటం లేదని అధిష్ఠానానికి ఫిర్యాదులు వెళ్లాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు కష్టపడుతున్నా, ఆయన బృందంలోని ఎక్కువ మంది సొంత పనులకే పరిమితమవుతున్నారన్న విషయం ఢిల్లీకి చేరింది. ఒకటిరెండు మోర్చాలు తప్ప జిల్లా పార్టీ అధ్యక్షులు కూడా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉంది. ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 15 రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాలకు కూడా కొందరు నేతలు హాజరు కాలేదు. అలాంటి నేతలందరికీ నితిన్ నబిన్ హెచ్చరికలుచేయటంతో పాటుగా భవిష్యత్ కార్యాచరణ పైన రూట్ మ్యాప్ ఫిక్స్ చేయనున్నారు.

## అక్కచెల్లెమ్మల జీవితాలతో

# చెలగాటం ఆడుతున్నారు

ఇప్పుడు, స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ, అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరపున పోరాడుతామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బకాయిపెట్టిన వారి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట మేరకు వారి జీతాలను కూడా పెంచాలని అన్నారు.

# నేనే అందరి కంటే పెద్ద జెన్ జీ

జెన్ జీ పిల్లలకు విజ్ఞప్తి చేస్తున్నా. అందరికంటే పెద్ద జెన్ జీ నేనే. నా కంటే ఇన్నోవేటివ్‌గా ఆలోచించేవారు ఉండరు. మీరు ముందుకొచ్చి ఏఐ, క్వాంటం నేర్చుకోండి. ఇన్నోవేటివ్‌గా ముందుకెళ్లేది నేర్చుకుంటే ఉపాధి కాదు బంగారు భవిష్యత్తుకు దారి చూపిస్తా." అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ఆగస్ట్ 15 నుంచి అన్ని జిల్లాలలో సంజీవని

మరోవైపు ఆగస్ట్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని పథకాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేయనుంది. మార్కాపురం పర్యటనలో చంద్రబాబు ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. అన్ని జిల్లాలలోనూ ఆగస్టు 15 నుంచి సంజీవని అమలు చేస్తామని ప్రకటించారు. యోగా, ధ్యానం వంటి వాటిపై దృష్టి పెట్టాలని.. తాజా ఆహారం తీసుకుంటూ జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. రైతులు కూడా తక్కువగా ఎరువులు ఉపయోగించాలని సూచించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామన్న చంద్రబాబు కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టును నిర్దేశిత సమయంలో పూర్తిచేస్తామన్నారు.

### వైసీపీ అమరావతి పర్యటనపై

మరోవైపు వైసీపీ నేతల అమరావతి పర్యటన ఉద్రిక్తతలకు దారితీసిన సందర్భంపై చంద్రబాబు స్పందించారు. అమరావతిలో కుట్ర చేసేందుకు వైసీపీ నేతలు వెళ్లారన్న చంద్రబాబు అక్కడి రైతాంగం ఐదేళ్లు పోరాడిన కోపంతో ఉన్నారన్నారు. ఐదేళ్లు అమరావతి రైతులు, మహిళలను అవమానించి ఇప్పుడు వెళ్లి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని దీంతో అక్కడి రైతులు తిరగబడ్డారని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' పై ట్రంప్ ట్వీట్!

శ్రీకారం చుట్టింది. ఈ వ్యవహారంపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్ వేదికగా స్పందించారు. హైదరాబాద్‌లోని ఒక రోడ్డుకు తన పేరు పెట్టడంపై రాష్ట్ర ప్రభుత్వానికి డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లోని హైదరాబాద్‌లో కొత్తగా డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ ఏర్పాటు అయిందని ఈ రకమైన గౌరవం దక్కించుకున్న తొలి అమెరికా అధ్యక్షుడిని తానే అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే థాంక్యూ అని ట్రంప్ రాసుకొచ్చారు. అమెరికా 250వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా.. ఈ నెల 23వ తేదీన అమెరికా కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ అవెన్యూగా పేరు పెట్టారు. ఈ క్రమంలోనే శిలాఫలకాన్ని సెర్గియో గోర్, భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమెరికా, భారత్ మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలమైంది అంటూ ఇద్దరు నేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే కేవలం అమెరికా కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టడం మాత్రమే కాదని ఇక నుంచి మరిన్ని ఇలాంటి నిర్ణయాలు ఉంటాయని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. గ్లోబల్ ఐటీ హబ్‌గా దూసుకెళ్తున్న హైదరాబాద్ నగరంలో ఉన్న మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీల కార్యాలయాలకు అతి సమీపంలోనే ఈ డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ ఉండటం విశేషం. ఇది వ్యాపారపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో మేలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇది హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయంగా మరింత పెంచడమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని అమెరికన్ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తొలిసారి ఈ ట్రంప్ అవెన్యూకు ప్రతిపాదనలు చేశారు. ఆ తర్వాత ఢిల్లీలో యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరమ్ వార్షిక సదస్సులోనూ గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన వ్యక్తులు, ప్రముఖ కంపెనీల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారికి గౌరవం కల్పించడంతో పాటు హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్ వంటి పేర్లను కూడా తెలంగాణ సర్కార్ పరిశీలిస్తోంది.

# అఫ్గానిస్తాన్‌లో 6.2 తీవ్రతతో భారీ భూకంపం

భూమి లోపలు 192 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం కేంద్రీకృతమైంది. పాకిస్థాన్, చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్‌లోనూ పలుచోట్ల భూమి కంపించినట్లు తెలుస్తోంది.

### శనివారం రాత్రి పలు రాష్ట్రాల్లో భూకంపం

భారత్‌లో ఉత్తరాదిన పలు రాష్ట్రాల్లో భూమి కంపించింది. శనివారం రాత్రి జమ్మూకాశ్మీర్, పంజాబ్, హర్యానా, న్యూఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాల్లో పలు ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో జనాలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఏం జరుగుతుందోనని ముందు జాగ్రత్తగా ప్రజలంతా తమ ఇళ్లు, ఆఫీసుల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ భూకంపం వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. అధికారులు అప్రమత్తమై పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అఫ్గానిస్తాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తరాది రాష్ట్రాల్లో కనిపించింది. జియోలాజికల్ సర్వే నివేదికల ప్రకారం ఉత్తర, తూర్పు అఫ్గానిస్తాన్‌లోని జుర్మ్ సిటీకి దక్షిణంగా 43 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు తేలింది. ఈ తీవ్రమైన ప్రకంపనల కారణంగా రాజధాని కాబూల్ లోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా గందరగోళ వాతావరణం నెలకొంది. జనాలు ప్రాణభయంతో తమ ఇళ్లు, ఆఫీసుల నుండి రోడ్లపైకి పరుగులు తీశారు.

# వైసీపీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి...

### – జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్ యాదవ్



**తుగ్గలి:** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి జరిగిందని వైసీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్ యాదవ్ అన్నారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ 50 లక్షలతో సచివాలయాలు,30 లక్షలతో రైతు భరోసా కేంద్రాలు,30 లక్షలతో హెల్త్ క్లినిక్‌లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించి కాలనీలు ఏర్పాటు చేశామని, వైయస్ఆర్ జలకళ ద్వారా సన్నకారు రైతులకు బోర్లు వేయించి మోటార్లు పంపిణీ చేశామని చెప్పారు. అదేవిధంగా నాడు–నేడు కింద ప్రతి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. జొన్నగిరి, పగిడిరాయి,రాతన పలు గ్రామాల్లో తారు రోడ్లు,సిమెంట్ రోడ్లు వేసిన ఘనత జగన్ హయాంలోనిదే అన్నారు. ఇంతవరకు యువత,మహిళలకు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఆయన తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు వేస్తామని వేయకుండా వెన్నుపోటు పొడిచింది టీడీపీయే అని ఆయన మండిపడ్డారు. ఎస్సీ,ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి ఒక్కటి అమలు చేయలేదని,గ్యాస్ సిలిండర్ల పథకం కూడా అరకొరగా చేశారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజల్ని మోసం చేయకుండా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ తెలియజేశారు.

# 'సర్'ను సీరియస్‌గా తీసుకోండి

### సీఎంగా రేవంత్ ఉన్నా.. కేసీఆర్‌నే తలుచుకుంటున్నారు..

ప్రస్తుతం సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం కేసీఆర్ గారినే తలుచుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య లాంటి ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే 10 ఏళ్ల కేసీఆర్ పాలన సాగిందని, ప్రజాసంక్షేమం, ప్రగతిపథం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని గుర్తుచేశారు. కానీ నేడు బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల తెలంగాణ ప్రజలకు కోలుకోని నష్టం జరిగిందని, ఎవరు నష్టపోయారో ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ కి పదవులు కొత్త కాదు కాదని, కేంద్ర కేబినెట్ మంత్రి వరకు ఎన్నో పదవులను త్యాగం చేసిన 50 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉందని కొనియాడారు. హైదరాబాద్ వచ్చిన మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కే సంగ్మా ప్రశంసలే కేసీఆర్ దార్శనికతకు నిదర్శనమన్నారు. కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఆశ్చర్యపోయిన మేఘాలయ సీఎం, తనకు స్వయంగా ఫోన్ చేసి ఇంత అద్భుతమైన వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదని అభినందించారని చెప్పారు. పోరాటయోధుడే పాలకుడైతే పరిపాలన ఎలా ఉంటుందో ఇదో ఉదాహరణ అని, నాడు ఉద్యమ నాయకుడికి ప్రజలు పాలనా పగ్గాలు అప్పగిస్తే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని అన్నారు. కానీ, రాష్ట్రం రాకెట్ వేగంతో దూసుకుపోయే సమయంలో పొరపాటునో, గ్రహపాటునో ఇప్పుడు ఒక తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఓ పిచ్చోడి చేతిలో రాయి ఉంటే చుట్టుపక్కల వారికి నష్టమని, అదే పిచ్చోడి చేతిలో రాష్ట్రం ఉంటే నాలుగు కోట్ల ప్రజలకు నష్టమని వ్యాఖ్యానించారు. తనకు హిట్లరే ఆదర్శం అని రేవంతే స్వయంగా ఒప్పుకున్నాడని, ఎవరైనా శ్రీరామచంద్రుడు, అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుంటే, నరకాసరుడు, రావణాసురుడిని మించిన హిట్లర్‌ను రేవంత్ ఆదర్శంగా తీసుకున్నాడని, అందుకే ఆయన పేరు ఇక నుంచి "హిట్లర్ రెడ్డి" అని కేటీఆర్ పిలిచారు.

### మూడో పంటకు రైతు బంధు అని ఆర్భాటం చేసిన ఘనుడు రేవంత్..

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఎందుకు ఇవ్వరని అడిగిన రేవంత్, ఇప్పుడు కుటుంబంలో ఒక్కరికే పెన్షన్ ఇస్తూ మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రైతుబంధు రూ.15 వేలు చేస్తానని 420 అబద్ధాలతో ప్రజలను ఆగంచేసి గద్దెనెక్కిన రేవంత్ పాలనలో రైతుబంధు దేవుడెరుగు, కనీసం యూరియాకు కూడా దిక్కులేదన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నాటి దరిద్రాలన్నీ మళ్ళీ దాపురించాయని, యూరియాను యాప్‌లో పెడతామన్న ప్రభుత్వానికి రంగారెడ్డి, మల్కాజ్‌గిరి జిల్లాల రైతులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రజనీకాంత్‌ను మించిన డైలాగులు కొడితే, భట్టి విక్రమార్క కమల్ హాసన్‌ను మించి యాక్టింగ్ చేశారని ఎద్దేవా చేశారు. 100 రోజుల గ్యారెంటీ కార్డు రెండున్నరేళ్లయినా నాలుక గీసుకోవడానికి కూడా పనికిరాకుండా పోయిందని, ఎస్సీ, ఎస్టీలకు అసైన్డ్ భూముల పట్టాలిస్తామని దగా చేశారని ఆరోపించారు.

### పదేళ్లలో కేసీఆర్ అప్పులు 2.8 లక్షల కోట్లు.. రేవంత్ అప్పులు 4 లక్షల కోట్లు

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ అబద్ధాలు చెప్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ సాధించిన నాడు రాష్ట్రంపై అప్పు రూ.72 వేల కోట్లు ఉంటే, కేసీఆర్ పదేళ్లలో చేసిన అప్పు కేవలం రూ.2 లక్షల 80 వేల కోట్లు మాత్రమేనని, అంటే సంవత్సరానికి రూ.28 వేల కోట్లు మాత్రమేనని లెక్కలు చెప్పారు. కేసీఆర్ అప్పుచేసి గురుకుల పాఠశాలలు పెట్టి, ఆరున్నర లక్షల మంది పిల్లలకు రూ.లక్షా 20 వేల కోట్ల ఖర్చుతో అత్యుత్తమ విద్యను అందించారని తెలిపారు. అలాగే లక్ష కోట్లతో కరెంట్ కష్టాలు తీర్చారని, కళ్యాణ లక్ష్మి ద్వారా 14 లక్షల మంది ఆడబిడ్డలకు మేనమామలా పెళ్ళి చేశారని, రూ.30 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశారని వివరించారు. రూ.72 వేల కోట్లు రైతుబంధు ద్వారా 70 లక్షల మంది రైతుల ఖాతాలో వేసి, రూ.30 వేల కోట్ల రుణమాఫీ చేశారని, కొత్త జిల్లాలు, కలెక్టరేట్లు, మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కానీ రెండున్నరేళ్లలో 4 లక్షల కోట్ల అప్పుచేసిన రేవంత్ ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సంచులు ఇచ్చే ముఖం కూడా లేదని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. కేసీఆర్ రైతుల ఖాతాలో డబ్బులు వేస్తే, రేవంత్ రెడ్డి 30 నెలల్లో 72 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టారని, రేవంత్ రెగ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని కొత్త డైలాగులు కొడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే ముందు కనీసం లక్షాధికారులను చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలు కోటి 67 లక్షల మంది ఉన్నారని, వారందరికీ నెలకు రూ.2500 చొప్పున ఐదేళ్లకు ఇవ్వాల్సిన రూ.లక్షా 50 వేలు వేస్తే తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరిట రేవంత్ అన్నదమ్ములు విలువైన భూములపై పడి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ గారు ఈ ప్రాంతంపై ప్రేమతో కొలువులు రావాలని అంతర్జాతీయ ప్రమాణాలతో ఫార్మా సిటీ తేవాలని ఏడేళ్లు కష్టపడి ప్రణాళికలు రచించి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరంలో 14 వేల ఎకరాలు సేకరించారని చెప్పారు. కానీ సీఎం రేవంత్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి భూములు రైతులకు ఇస్తామని చెప్పి, ఇప్పుడు మాట మార్చి రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని మండిపడ్డారు.

### రేవంత్ ఫ్యూచర్‌కే దిక్కు లేదు

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఫ్యూచర్‌కే దిక్కులేదని, రాహుల్ గాంధీకి కోపం వస్తే ఒక్కరోజులో ఆయన ఫ్యూచర్ లేకుండా పోతుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తన అల్లుడికి, తమ్ముడికి ఫార్మా భూములు ఇస్తానంటే చట్టం ఒప్పుకోదన్నారు. కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డు ఇస్తామని, దానితో ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తుందని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఎన్నికల తర్వాతే ఆర్టీసీ విలీనం

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 3 కీలక అంశాలు అని పేర్కొన్న మంత్రి 11 శాతం పీఆర్సీ జూలై నెల జీతం నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలని ఇప్పుడు మాట మార్చుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని కార్మికులు తేల్చి చెప్పినట్లు గుర్తు చేశారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా వాటికి ఎన్నికలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఎన్నికల నోడల్ అధికారిగా లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసి త్వరలోనే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించే దిశగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తేల్చి చెప్పారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి ప్రతినిధులను విలీన కమిటీలో చేర్చే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాదిరి విలీనం తర్వాత ఇబ్బందులు కలగవద్దని గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నేతలను ఆ కమిటీలో చేర్చి ప్రభుత్వంలో విలీనం చేసేందుకు విధివిధానాలు తయారు చేసేలా నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కొంతమంది కార్మిక సంఘాల నాయకులు గుర్తింపు సంఘాల ఎన్నికలు జరగకుండా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం జరిగే ప్రక్రియను వివాదాస్పదం చేయడం సరికాదన్నారు. ప్రతీ హామీని నెరవేర్చేందుకు సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తోందని కార్మికులు నిజాలను గుర్తించి అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. విలీన ప్రక్రియ భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు.

# తెలంగాణలో పెరుగుతున్న పులులు

8 నెలలపాటు ఈ సర్వేను నిర్వహించారు. పులుల కదలికలను కచ్చితంగా గుర్తించేందుకు టైగర్ రిజర్వ్‌ను 2 చదరపు కిలోమీటర్ల గ్రిడ్‌లుగా విభజించారు. మొత్తం 1120 ప్రాంతాల్లో 2240 కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశారు. ఈ సర్వేను 4 విడతలుగా నిర్వహించగా ప్రతి విడతలో కెమెరాలను 30 రోజుల పాటు నిరంతరంగా పర్యవేక్షించారు. దీంతో పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంచారం కూడా ఆ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఈ సర్వేను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్యయ నాగర్‌కర్నూల్ జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర పర్యవేక్షణలో నిర్వహించారు. ఫారెస్ట్ డివిజనల్ అధికారులు, రేంజ్ అధికారులు, ఫ్రంట్‌లైన్ ఫారెస్ట్ సిబ్బంది, రిజర్వ్ బయాలజిస్టులు, హైటికోస్ బృందం కలిసి ప్రణాళిక రూపొందించడం నుంచి డేటా విశ్లేషణ వరకు అన్ని దశల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ పులుల అంచనా కార్యక్రమంలో ఈ కెమెరా ట్రాప్ సర్వే అత్యంత కీలకంగా ఉంటుంది. ఈ సర్వే ద్వారా పులుల జనాభా, వాటి వ్యాప్తి, ఆహార జీవుల లభ్యత, అడవుల నాణ్యత వంటి అంశాలపై శాస్త్రీయ సమాచారాన్ని సేకరిస్తారు. ఈ సమాచారం భవిష్యత్తులో పులుల సంరక్షణకు మరింత సమర్థవంతమైన వ్యూహాలు రూపొందించేందుకు ఉపయోగపడుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# అధికారం ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్
- అహ్మదీపూర్‌లో రూ.2.16 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన అనారోగ్య బాధితులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బోయిని స్వరూపకు రూ.51,000, చాకలి భాగ్యకు రూ.21,500, కుంట సుమలతకు రూ.60,000, వంక శ్రీనివాస్‌కు రూ.21,500, చాకలి కిష్టయ్యకు రూ.14,500, శిగుళ్ల బైరవ్వకు రూ.47,500 చొప్పున మొత్తం సుమారు రూ.2.16 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.రైతు భరోసా, పంట బోనస్, రైతు బీమా వంటి హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నా వారికి తగిన సహాయం అందడం లేదని పేర్కొన్నారు. యూరియా పంపిణీలో యాప్ విధానం కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వ నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి తిరిగి అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ నాయకత్వమే భరోసా అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు చాడా శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, కిష్టారెడ్డి, సింగారెడ్డి సంపత్ రెడ్డి, నర్సింహారెడ్డి, రాములు గౌడ్, నాంపల్లి, బుచ్చిరెడ్డి, కనకయ్య, బాలయ్య, రమేష్, మోహన్ రెడ్డి, సంజీవ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే

**మంచిర్యాల :**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ ముల్కల్ల పాఠశాల లో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

. .తరగతుల గదులను పరిశీలించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో మాట్లాడగా మంచినీరు సమస్య ఉందని చెప్పగానే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే స్పందించి సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడి వెంటనే పాఠశాలలో ఉన్న మంచినీరు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారుప్రతి తరగతి గదుల్లో కూర్చులు బెంచీలు ఇతర అవసరాలు ఏమున్నా కూడ అతి తొందరగా తీరుస్తా అని ఉపాధ్యాయులకు విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# హైడ్రా తో పెట్టుకుంటే నేలమట్టమే

# కబ్జాదారుల గుండెల్లో రైళ్లు

**గత ప్రభుత్వాలలో కబ్జా చేసిన భూముల స్వాధీనం**

**ఇంకా చాలా ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతులలో**

**రాజకీయ నాయకుల అండదండతో**

**కొన్ని కబ్జాలకు వెళ్లలేక పోతున్నారా.?**

**హైడ్రా పూర్తిస్థాయిలో పనిచేయాలని ప్రజల విన్నపం**

**ఆర్థిక, రాజకీయ బలం ఉన్నవాళ్లను వదిలేస్తున్నారన్న ఆరోపణలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా అంటే కబ్జా దారుల గుండెల్లో రైళ్ల పరిగెత్తుతూన్నాయి.అసలు హైడ్రా అంటే "హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్



మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ".దీని విధి విధానాలు:రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు,జంటనగరాల్లో ఉన్న చెరువులు బావులు కుంటలు,పార్కులు తదితరకెటగిరికి చెందిన ప్రజా ఆస్తులను పరిరక్షించడానికి ఏర్పాటు చేసిన స్పెషల్ విభాగం హైడ్రా.26 ఆగస్టు 2024 సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరును ప్రకటించడమే కాకుండా దాని విధి విధానాలు పై వివరణఇచ్చారు.అయితే హైడ్రా మొదట్లో సిఎం కనుసన్నల్లో నడుస్తున్న యంత్రం అని పలు రాజకీయ పార్టీలు విమర్శించారు.మరి కొందరు అయితే పేదలు ఏర్పాటు చేసుకున్న పిచుక గుళ్ళు సైతం వదల కుండా నేల మట్టం చేస్తున్నారని సర్కార్ పై దుమ్మెత్తి పోశారు.ఇక అసలు విషయానికి వస్తే భూబకాసురులు కబ్జా చేసిన స్థలాలు హైడ్రా కబస్తహస్తలోక వెళ్లిపోతుంటే వనుకు పుట్టి ఏం చేయాలో తోచక కోర్టు మెట్లు ఎక్కుతున్నారు. హైడ్రా రెండెళ్లూ పూర్తి కాక ముందే కోర్టుల్లో వందల సంఖ్యలో పిటిషన్లు దాఖలయ్యాయి.ఇప్పటిదాకా హైడ్రా వెయిల కోట్లల్లో ఉన్న ప్రభుత్వ భూములను తమ ఆధీనంలో కి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.అదరక, బెదరకఎన్ని వత్తులు వచ్చినా ముందుకు దూసుకుపోతున్న హైడ్రా యంత్రాంగం.

### పురావస్తుశాఖకు చెందిన సర్వే నెంబర్ "1"సుమారు 117 ఎకరాల భూమి అన్యాక్రాంతం:

సికింద్రాబాద్ బోయిన్ పల్లి హస్మత్ పేటలో బాలానగర్ మండలానికి చెందిన సర్వే నెంబర్ 1 లో సుమారు 117 ఎకరాల భూమి ప్రభుత్వం భూమిగా మండలధికారులు గతంలో పదుల సార్లు వెల్లడించారు.ఆ స్థలంలో రెవెన్యూ బోర్డులు సైతం ఏర్పాటు



చేసినప్పటికీ కబ్జా మాత్రం ఏదెచ్చగా కొనసాగింది. దీని కంతటికీ కారణం అప్పటి రెవెన్యూ అధికారులే .? ఓల్డ్ బోయిన్ పల్లి పాత బస్ స్టాండ్ నుంచి మొదలు కొని మానవసరోవర్‌వరకు సర్వే నెంబర్ 1 విస్తరించి ఉంది.గతంలో "ప్రేమ్ సాగర్" అనే రియల్టర్ సుమారు ఇరవై ఎకరాల్లో మానవ సరోవర్ పేరుతో ఎత్తైన ఆకాశహర్మ్యాల్లను నిర్మించారు.అప్పుడు అక్కడేఅవినీతి బీజం పడింది.అప్పుడే రెవెన్యూ అధికారులు చెక్ పెడుతే సమస్య ఇక్కడి దాకా వచ్చేది కాదు.వందకి పైగా ఎకరాల భూమి అన్యాక్రాంతం అయ్యేది కాదు.కొంత మంది తప్పుడు సర్వే నెంబర్లతో సర్కార్ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి.గత ఇరవై ఏళ్ల క్రితం ఖాళీగా ఉన్న స్థలం ప్రస్తుతం రాజకీయ నాయకుల ఓటు బ్యాంకుగా మారిపోయింది.పేదల గూళ్ళు అంటూ ఎవ్వరూ అటువైపు పొకూడదని నేతలు అధికారులకు వార్నింగ్ లుకూడా ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే.చిన్న చిన్న కాలనీలు,పెద్ద బస్తీలు ఏర్పాటు అవ్వడమే కాకుండా మున్సిపల్ కార్యాలయం నుంచి ఇంటి పన్ను, నిర్మాణ అనుమతులు,కరెంట్, మంచినీటి సౌకర్యం,డ్రైనేజ్ తదితర మౌళిక సదుపాయాలు స్థానికులు పొందుతున్నారు.వీరికి స్థానిక వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందజేస్తున్నారు.ఈ నేపథ్యంలో గత రెండు నెలలుగా బోయిన్ పల్లి ప్రాంతానికి చెందిన పలువురు హైడ్రా అధికారులకు సర్వే నెంబర్ 1 పై రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.గమ్మత్తైన విషయం ఏమిటంటే ఈ స్థలంలో కబ్జా దారులు పోలీసులు,విలేకరులు,స్థానిక నేతలు,ప్రజా సంఘాల ప్రతినిధులు రకరకాల వ్యక్తులకు పరిస్థితులు బట్టి నగదు,స్థలాలు ఇచ్చారని స్థానికులు నిన్న సంఘటన స్థలంలోగుసగుసలాడుకుంటున్నారు.? ఇప్పటికైనా ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా చొరవతో సుమారు నిన్న




పదిఎకరాల భూమిని అధీనంలోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.మొదటిగా రంగంలోకి దిగిన హైడ్రా నిర్మాణంలో ఉన్న వాటిని, అలాగే ప్రహారీ గోడలను నేలమట్టం చేశారు.ఖాళీ స్థలంలో ఫినిషింగ్ (కంచె) వేశారు.ఈ ఆపరేషన్ లో ఏసిపి,పదిమంది ఇన్స్పెక్టర్ లు,ఎనిమిది మంది ఎస్సైలు,యాభై కి



పైగా కానిస్టేబుల్స్,హైడ్రా కు చెందిన సిబ్బంది సుమారు వందకు పైగా ఉన్నట్లు సమాచారం.? అలాగే బాలానగర్ మండలానికి చెందిన సర్వేయర్ అనితా,ఆర్ఐ, విఆర్వో తదితరులు పాల్గొన్నారు.

### రెవిన్యూ అధికారుల వివరణ:

గత కొన్నేళ్లుగా సర్వే నెంబర్ 1 పై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సర్వేయర్ అనితా తెలిపారు.సంఘటనస్థలానికి వచ్చి పదుల సార్లు స్థానిక ప్రజలకు నిర్మాణాలు చేపడుతున్న వారి పై చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు.ఆయనవారిలో మార్పు రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఛత్రి స్థలంలో కబ్జాకు గురైన స్థలంలో ప్రస్తుతం ప్రభుత్వ బోర్డులుఏర్పాటు చేస్తున్నట్లు, తరువాత నిర్మాణాలు ఏర్పాటు చేసుకుని ఇండ్లల్లో ఉన్న వారిని పిలిచి వారి దగ్గర దస్తావేజులు పరిశీలిస్తామని అవి నోటరీ, ఫేక్ డాక్యుమేట్లు అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పారంపర వైద్యులు - పర్యావరణ పరిరక్షణలో నిశ్శబ్ద యోధులు

## ఔషధ మొక్కల పరిరక్షణ ద్వారా జీవవైవిధ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడే ఒక ఆచరణీయ ప్రాజెక్టు ప్రతిపాదన

### ఉపోద్ఘాతం

వర్షాకాలం ఆరంభమైన ప్రతిసారీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, జీవవైవిధ్య సంరక్షణ లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇది అభినందనీయమైన చొరవ. అయితే ఈ ప్రయత్నాలు సంపూర్ణ ఫలితాన్ని ఇవ్వాలంటే, పర్యావరణ పరిరక్షణకు పరోక్షంగా అత్యంత సహజంగా దోహదపడే ఒక సమూహాన్ని - పారంపర వైద్యులను, అనువంశిక వైద్యులను - ఈ ప్రక్రియలో నేరుగా భాగస్వాములుగా చేయాల్సిన అవసరం ఉంది. ఔషధ మొక్కలతో జీవనం సాగించే ఈ వైద్యుల సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరిపి, పర్యావరణ పరిరక్షణకు కొత్త ప్రాంతాలను, కొత్త ఆలోచనలను, కొత్త మార్గాలను అన్వేషించడంలో వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలి.

### పారంపర వైద్యులకే ఎందుకు ప్రాధాన్యత?

పారంపర వైద్యులందరినీ పర్యావరణ పరిరక్షణలో భాగం చేస్తే, వారు తాము వాడే ఔషధ మొక్కలను తప్పనిసరిగా తమ ఆవరణలో లేదా తమ ప్రాంతంలో పెంచుతారు. ఎందుకంటే ఆ మొక్కలు వారికి నిత్యావసరం - కాబట్టి వాటిపై వారు సహజంగానే అదనపు శ్రద్ధ చూపుతారు. ఈ క్రమంలో ఆయుర్వేద ఔషధ సంపద పరిరక్షణ జరుగుతుంది, దాని ద్వారా పర్యావరణ పరిరక్షణ కూడా దానంతట అదే సాగుతుంది. మరో ముఖ్యమైన అంశం - ఔషధ మొక్కలు సాధారణంగా చీడపీడలను ఆశించవు, తక్కువ సంరక్షణతోనే బాగా పెరుగుతాయి, పరిసరాలకు మేలు చేస్తాయి, జీవవైవిధ్యాన్ని కూడా కాపాడతాయి. అందుకే ఈ విషయాన్ని ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేసి, పర్యావరణ పరిరక్షణలో కీలక బాధ్యత వహించగల పారంపర వైద్యుల సంఘాలకు వైద్య వ్యవస్థలో సముచిత ప్రాధాన్యతనివ్వాలి.పారంపర వైద్యులలో చాలామంది రైతులు కూడా ఉన్నారు. వారికి ఔషధ మొక్కల సాగుపై పూర్తి రాయితీలు, సహకారం అందించి ప్రోత్సహిస్తే, వారు నిశ్చయంగా ముందుకు వస్తారు. వీరు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటారు కాబట్టి, వారికి ఏ వైద్యశాస్త్రానికి సంబంధించిన మొక్కలైనా అందిస్తే, వాటిని కంటిపాపలుగా పెంచుతారు. ఇది ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసే అత్యంత ఆచరణాత్మక మార్గం.

### ప్రతి వైద్యునికి అందించవలసిన మొక్కలు

కనీసం ప్రతి పారంపర వైద్యునికి 10--12 అడుగుల ఎత్తు ఉన్న ఔషధ వృక్షాలను ప్రభుత్వం అందించాలి. ఇవి ప్రభుత్వ నర్సరీలలో, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ నర్సరీలలో, ఫారెస్ట్ నర్సరీలలో ఇప్పటికే



అందుబాటులో ఉన్నాయి - వాస్తవానికి చాలా నర్సరీలలో ఇవి నిరుపయోగంగానే మిగిలిపోతున్నాయి.

### వీటిలో కొన్ని..

అర్జున, అడ్డసరం, వేగిస, రేల, శ్రీగంధం, కొడిశపాల, పారిజాతం, వావిలి, అవిశ, మారేడు, నేరేడు, శిరీష ఇంకా అంతరించే దశలో ఉన్న అనేక మొక్కలు కూడా అందించొచ్చు వీటితో పాటు కలబంద, తులసి, రణపాల, కేశవర్ధిని , భ్రుంగారాజ, అశ్వగంధ, సర్పగంద, సరస్వతీ, శంఖ పుష్పి వంటి చిన్న ఔషధ మొక్కలు కూడా ఇప్పటికే నర్సరీలలో పుష్కలంగా ఉన్నాయి. ఇవి నగరాలలో కుండీలలో పెంచుకోవడానికి అనువైనవి - వీటి ద్వారా నగర పర్యావరణం, ప్రజారోగ్యం, ఆక్సిజన్ లభ్యత మెరుగుపడతాయి. తమ పనికి అవసరమైన ఔషధ మొక్కలు పరిసరాల్లో ఉంటే, వైద్యులు వద్దన్నా వాటిని పెంచుతారు, ఇతరులను పెంచేలా ప్రోత్సహిస్తారు.

ఔషధ వనాలు, ఆలయ మూలికలు

పారంపర వైద్యులు తమ ఊర్లలో ఔషధ వనాలను అభివృద్ధి చేయగల సామర్థ్యం కలిగినవారు. ప్రతి ఆలయంలో పవిత్రంగా భావించే రావి, మర్రి, మేడి, మారేడు , జువ్వి వంటి ఎన్నో ఎంతో ప్రాముఖ్యత కలిగిన మూలికా వృక్షాలను కూడా వీరు పెంచుతుంటారు. ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున వృథాగా ఉన్నాయి - ఔషధ వనాల పెంపకానికి ఇవి అనువుగా ఉన్నాయి. వీటిని వైద్య సంఘాలకు, వైద్య ప్రతినిధులకు చూపిస్తే, వారు అక్కడ వనాలు పెంచేందుకు, అడవులలో విత్తన బంతులు, మొక్కలు నాటేందుకు ముందుకు వస్తారు. ఇది తప్పక విజయవంతమవుతుంది.

### అసలు సమస్య - కమ్యూనికేషన్ గ్యాప్

ఇక్కడ నెలకొన్న అతిపెద్ద సమస్య ఒక్కటే - కమ్యూనికేషన్ గ్యాప్. పారంపర వైద్యులను ఎలా సంప్రదించాలో, ఎలా డాక్యుమెంటేషన్ చేయాలో, ఎలా అప్రోచ్ అవ్వాలో, వారిని ప్రభుత్వం ముందుకు ఎలా తీసుకురావాలో స్పష్టత లేదు. ఫలితంగా, గతంలో ఎన్నిసార్లు కోరినా, ఔషధ మొక్కలు అందించే సంస్థలు పెద్ద ఎత్తున ముందుకు రాలేదు. ఈ గ్యాప్‌ను తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆయా సంస్థలకు పూర్తి సహకారం అందించాలి.

### ప్రతిపాదన - పైలట్ ప్రాజెక్టు

వర్షాకాలం ఆరంభమవుతున్న ఈ తరుణంలోనే ఈ కార్యక్రమాన్ని ఒక పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని మేము కోరుతున్నాం. దీని కింద:

- సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులు మండల స్థాయిలో ప్రతిచోట ఉన్న పారంపర వైద్యులను, పర్యావరణంపై పనిచేసే వారిని, ఔషధ మొక్కలతో చికిత్స చేసే ప్రకృతి వైద్యులను - అంటే ఏ వైద్య శాస్త్రానికి చెందిన ప్లాంట్-బేస్డ్ చికిత్సకులైనా --- గుర్తించి జాబితా చేయాలి.
- ప్రభుత్వ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఫారెస్ట్ నర్సరీలలో అందుబాటులో ఉన్న ఔషధ మొక్కలను ఈ వైద్యులకు రాయితీపై లేదా ఉచితంగా అందించాలి.
- ఔషధ మొక్కల సాగు చేసే రైతు-వైద్యులకు పూర్తి రాయితీలు, సాంకేతిక సహకారం కల్పించాలి.
- ఔషధ వనాల పెంపకానికి వృథాగా ఉన్న ప్రభుత్వ భూములను వైద్య సంఘాలకు అందుబాటులోకి తేవాలి.
- పారంపర వైద్యులను సంప్రదించడం, డాక్యుమెంటేషన్ చేయడం వంటి ప్రక్రియలకు స్పష్టమైన మార్గదర్శకాలు, ఒక నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.



### మహా సంఘం వాగ్దానం

ఈ దిశగా 'ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం' ముందుండి పనిచేస్తుంది. పర్యావరణ పరిరక్షణకు పని చేసే ప్రతి సంస్థతో కూడా సమన్వయంతో పని చేయడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం పిలుపు ఇస్తే, ప్రతి జిల్లాలోని పరంపర వైద్యులను మేల్కొలిపి, ఔషధ మొక్కలను అందించడంలో మా వంతు ప్రయత్నాలు చేస్తాం. ఈ విషయమై ప్రభుత్వానికి నేరుగా మా సంఘం తరపున ఒక బహిరంగ లేఖను అందజేస్తున్నాం.

### ముగింపు

వర్షాకాలంలోనే ఈ కార్యక్రమం మొదలవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టి, అధికారులు తక్షణమే, పూర్తి సహకారంతో ఈ దిశగా అడుగులు వేయాలని మేము కోరుకుంటున్నాం. పారంపర వైద్యులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుగా చేయడం అనేది వ్యయప్రయాసలు లేకుండా, సహజంగా, శాశ్వతంగా ఫలితాలనిచ్చే ఒక ఆచరణాత్మక మార్గం.


**ఇట్లు,**

**సింహాచలం లక్ష్మణస్వామి**

**వ్యవస్థాపక అధ్యక్షులు**

**ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం (Rg. No.979/2025 )**

**నారపపల్లి, హైదరాబాద్**

**సెల్ 9908289830**

# ఆలయ నిర్మాణానికి

# మాజీ సర్పంచ్ రూ. 51 వేల విరాళం

**శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టకు తరలివచ్చిన భక్తులు**

**కమిటీ సభ్యులకు నగదు అందజేసిన బీఆర్ఎస్ నేత జగన్ రెడ్డి**

**హాజరైన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) ఎల్లంపేట పురపాలక పరిధిలోని శ్రీరంగవరంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఆలయ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ వేడుకకు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత అప్పమ్మ గారి జగన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ రెడ్డి ఆలయ నిర్మాణ నిధి కోసం తన వంతు సహాయంగా రూ.51 వేల విరాళాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.

### ఆధ్యాత్మికతతోనే మనశ్శాంతి : జగన్ రెడ్డి

విరాళం అందజేసిన అనంతరం జగన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరంగవరం గ్రామంలో ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా స్థానికులు ఇంతటి భవ్యమైన ఆలయాన్ని నిర్మించడం ఎంతో హర్షనీయమన్నారు. స్థానిక ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిత్యం భగవత్ స్మరణ ద్వారా ఆత్మసంతృప్తిని, మానసిక ప్రశాంతతను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలు

**- గోదా అరుణ్ యాదవ్, బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు**

**- ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల,కార్యాలయాల బంద్**

**బీసీ సేన విద్యార్థి సంఘం పిలుపు**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న రూ. 8 వేల కోట్ల పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల బంద్‌కు బీసీ సేన విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు గోదా అరుణ్ యాదవ్ ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు. బంద్ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడించనున్నట్లు ఆయన ప్రకటించారు.

### విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలు : గోదా అరుణ్ యాదవ్, బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు

ఈ సందర్భంగా గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పూర్తిగా ఎత్తివేయాలని చూస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల లక్షలాది మంది పేద, వెనుకబడిన తరగతుల విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా ఆగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలి. లేనిపక్షంలో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.

### 30న జరగబోయే కాలేజీల బంద్ మరియు కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎలాంటి మార్పులు లేకుండా యధావిధిగా కొనసాగించాలి. దీంతో పాటు పెండింగ్ లో ఉన్న రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. దీంతో పాటు ఈ నెల 30న జరగబోయే కాలేజీల బంద్ మరియు కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలను విజయవంతం చేయాలని విద్యార్థులకు, విద్యార్థి సంఘాల నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.

# ఛాత్రోన్ కి గూంజ్ ఉద్యమానికి మద్దతుగా

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

**"యువత గొంతుకే దేశ భవిష్యత్తు. ఛాత్రోన్ కి గూంజ్ ఉద్యమాన్ని విజయవంతం చేయాలి" :ఆంక్ష రెడ్డి**




గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) టీపీసీసీ ఆదేశాల మేరకు, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రారంభించిన "ఛాత్రోన్ కి గూంజ్" ఉద్యమానికి మద్దతుగా గజ్వేల్ పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, తరచూ జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియల్లో జాప్యాలు లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, పేపర్ లీకేజీల కారణంగా వారి శ్రమ వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ ఉద్యోగాల భర్తీపై స్పష్టమైన విధానాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయిని యాదగిరి, వంటేరు కొండల్ రెడ్డి, ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ సమీర్, మొహమ్మద్ ఆజ్గర్, అజర్ పాషా, చెప్పాలా శ్రీనివాస్, బయ్యారం బాల్రెడ్డి సర్పంచులు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు తీవ్ర గాయాలు

**- మానవత్వం, నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది**

**- క్షతగాత్రుల ప్రాణాలు కాపాడి... తులం బంగారం, నగదును**

**కుటుంబ సభ్యులకు అప్పగించిన ఈఎంటి రవి, పైలట్ రవితేజ**





ఘట్కేసర్ (ప్రశ్న న్యూస్ )రోడ్డు ప్రమాదానికి గురై అత్యవసర స్థితిలో ఉన్న ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను సకాలంలో ఆదుకోవడమే కాకుండా, వారి విలువైన వస్తువులను భద్రపరిచి అప్పగించడం ద్వారా కీసర 108 సిబ్బంది తమ నిజాయితీని చాటుకున్నారు. ఈ ఘటన ఘట్కేసర్ మండల పరిధిలో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

### ఫ్లైఓవర్ వద్ద ఘోర ప్రమాదం..

పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ ప్రాంతం నుండి యాదగిరిగుట్టకు ఒకే కంపెనీలో పనిచేసే ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు బైక్‌పై బయలుదేరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలోని హౌషాపూర్ గ్రామ సమీపంలో గల నూతన హెచ్.పి.సీ.ఎల్ ఫ్లై ఓవర్ వద్దకు రాగానే ఒక పెట్రోల్ ట్యాంకర్ వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న పురుషోత్తం (30), నవనీత (26) అనే ఇద్దరు టెక్కీలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

### సకాలంలో స్పందన.. ప్రాణ రక్షణ..

సమాచారం అందిన వెంటనే కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి చిత్రం రవి, పైలట్ రవితేజ క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రులను అంబులెన్స్‌లోకి ఎక్కించి, ప్రాథమిక అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించారు. తీవ్ర రక్తస్రావాన్ని అరికట్టి, నొప్పి నివారణ చర్యలు చేపట్టారు. బాధితులు భయాందోళనకు గురికాకుండా మనోధైర్యాన్ని ఇస్తూ, మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఆసుపత్రికి తరలించారు.

### నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

బాధితులకు చికిత్స అందిస్తున్న సమయంలో వారి వద్ద లభించిన తులం బంగారపు గొలుసు, రూ. 4,300 నగదుతో పాటు వారి మొబైల్ ఫోన్లను 108 సిబ్బంది అత్యంత జాగ్రత్తగా భద్రపరిచారు. ప్రమాద సమాచారాన్ని వెంటనే వారి కుటుంబ సభ్యులకు చేరవేసి, ఆసుపత్రికి పిలిపించారు. అనంతరం బాధితుల సొత్తును వారి కుటుంబ సభ్యులకు సురక్షితంగా, నిజాయితీగా అప్పగించారు. ఆపత్కాలంలో ప్రాణాలు కాపాడటమే కాకుండా, తమ విలువైన వస్తువులను, నగదును తిరిగి అప్పగించిన 108 ఈఎంటి చిత్రం రవి, పైలట్ రవితేజల నిజాయితీని చూసి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. సిబ్బందికి చేతులు జోడించి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలిపారు. స్థానికులు, పోలీసులు సైతం 108 సిబ్బంది సేవలను కొనియాడారు.

# ఓటు హక్కుతోనే పౌరసత్వ బలం

**- చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్**

**ఓటరు అవగాహన కోసం రంగంలోకి బీజేపీ**

**ఓటర్లకు కీలక సూచనలు**

**సర్ కార్యక్రమానికి విశేష స్పందన**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ ఉమ్మడి డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. బీజేపీ సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఈ ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఇందులో భాగంగా మేడ్చల్, కిష్టాపూర్-పూడూర్ డివిజన్‌లలోని పలు పోలింగ్ బూత్‌లలో బీఎల్ఓలతో కలిసి బీజేపీ బిఎల్ఏలు ఇంటింటికీ తిరిగారు. ఓటర్లకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ సర్ పత్రాలను అందజేశారు.

### ఓటు హక్కుతోనే పౌరసత్వ బలం : చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సర్ ద్వారా తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును పొందడం ద్వారానే భారతదేశ పౌరసత్వాన్ని మరింత బలోపేతం చేసుకోగలరని ఆయన ఆకాంక్షించారు.

### ఓటర్లకు కీలక సూచనలు..

బీఎల్ఓలు అందించే రెండు పత్రాల్లోని సూచనల ప్రకారం ఓటర్లు తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి. నింపిన పత్రాలలో ఒకదానిని రసీదుగా ఓటర్లు తమ వద్దే భద్రపరుచుకోవాలి. రెండవ పత్రాన్ని బీఎల్ఓలు ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు ప్రక్రియ కోసం ఉపయోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఉమ్మడి డివిజన్ పరిధిలోని బూత్‌లలో జరిగిన ఈ విస్తృత ప్రచారంలో చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు మల్లేష్ యాదవ్, రతన్ రాథోడ్, వెంకటేష్ ముదిరాజ్, నర్సింగ్ రజక, పురుషోత్తం, వడ్డేపల్లి నర్సింహ కురుమ, ఒగ్గు భాస్కర్ కురుమ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేరాల నివారణలో ప్రైవేటు భద్రత భాగస్వాముల పాత్ర కీలకం

**డి సి పి ఎన్ కోటిరెడ్డి**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) నేరాల నివారణలో ప్రైవేట్ భద్రత సిబ్బంది, సీసీటీవీ విక్రేతల పాత్ర కీలకమని డిసిపి ఎన్ కోటిరెడ్డి అన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు, సెక్యూరిటీ గార్డులు సిసిటివి విక్రేతల కోసం సైబరాబాద్ పోలీసులు అవగాహన చైతన్య సదస్సు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్. కోటిరెడ్డి, మార్గదర్శకత్వంలో, సైబరాబాద్ పోలీసులు శనివారం సాయంత్రం మేడ్చల్‌లోని కండ్లకోయలో గల సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో కుత్బుల్లాపూర్ జోన్‌కు చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు, సెక్యూరిటీ గార్డులు సిసిటివి విక్రేతల కోసం అవగాహన చైతన్య సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు. ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్ జోన్ అదనపు డిసిపి పురుషోత్తం,మేడ్చల్ డివిజన్ ఏసిపిశంకర్ రెడ్డి కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసిపి బాల గంగిరెడ్డి కుత్బుల్లాపూర్ జోన్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ, ప్రజా భద్రతను పటిష్టం చేయడంలోనూ, నేరాల నివారణలో పోలీసులకు సహకరించడంలోనూ ప్రైవేట్ భద్రతా సిబ్బంది, సీసీటీవీ విక్రేతల కీలక పాత్రను పోషిస్తాయని డీసీపీ నొక్కి చెప్పారు. పోలీసులు, ప్రైవేట్ భద్రతా భాగస్వాముల మధ్య సమన్వయం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నియంత్రణ చట్టం (పీఎస్ఏఆర్ఏ), 2005లోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఉద్ఘాటించారు.ప్రజల భద్రత, రక్షణను నిర్ధారించడంలో అవగాహనను పెంచడం, పోలీసులు, ప్రైవేట్ భద్రతా సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, మరింత అప్రమత్తతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా ప్రక్షాళన అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్

**297వ డివిజన్‌లో ముగిసిన సర్ కార్యక్రమం**

**ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 297వ డివిజన్ పరిధిలో గల 57, 58, 61, 62, 63 పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, పి. లక్ష్మణ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా ప్రక్షాళన అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, విశ్వసనీయంగా కొనసాగాలంటే పకడ్బందీ ఓటరు జాబితా ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు కావడం, తప్పులను సరిదిద్దడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి పేర్లను తొలగించడం ద్వారానే ఓటుకు అసలైన విలువ పెరుగుతుందని అన్నారు.

### ప్రజలకు పిలుపు -- ముఖ్యమైన సూచనలు..

ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా సరిచూసుకోవాలి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. దీంతో పాటు ఓటరు కార్డుల్లో తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సహకరిస్తోందని ఆయన కొనియాడారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఈ సర్ కార్యక్రమంలో పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.

# మేడ్చల్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ డివిజన్ లో ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందిస్తామని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ పట్టణంలోని 6,7 వ వార్డు కింది బస్తి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మేడ్చల్ సర్కిల్ కార్యాలయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూసోనియా గాంధీ స్ఫూర్తితో ఇందిరమ్మ పేరుతో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత గౌరవం,స్థానం ఉంటుంది" అని అన్నారు.మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేసి చూపించామని త్వరలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు.మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి,రూ.500 గ్యాస్ సిలిండర్ తో ప్రతి ఇల్లు ఆనందంగా ఉండాలి" అని అన్నారు. వందలాది మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ , దుర్గం శంకర్, సంతోష్ గౌడ్, నాగభూషణ్ బాబు,కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్ రంజిత్ రెడ్డి పార్టీ కార్యవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన లోకేష్ పర్యటనను కూటమి నాయకులు



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర మంత్రివర్యులు ప్రియతమ నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా మన శ్రీకాళహస్తి నియోజకవర్గానికి విచ్చేస్తుండడం నాకు మరియు మన కూటమి శ్రేణులందరికీ ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తోంది.జూలై 1వ తేదీన మన నియోజకవర్గంలో నిర్వహించబోయే భారీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి లోకేష్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా, అట్టహాసంగా నిర్వహించే ఏర్పాట్లలో భాగంగా మన నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సభ ప్రాంగణాలను కూటమి ముఖ్య నాయకులు, అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది సభకు విచ్చేసే కార్యకర్తలకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించడమైనది. నియోజకవర్గ ప్రగతికి సరికొత్త ఊపునివ్వబోతున్న మన లోకేష్ పర్యటనను కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కదిలివచ్చి బ్రహ్మాండంగా విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాను.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లకు గండం
## 2000 మంది ఉద్యోగాలు ప్రమాదంలో

- పార్ట్ టైం స్వీపర్లతో భర్తీ : జి ఓ వల్ల స్కావెంజర్ల జీవనోపాధి అస్తవ్యస్తం.
- పాఠశాల పరిశుభ్రతకే ముప్పు : స్కావెంజర్లను తొలగించవద్దని డిమాండ్.
- గంట స్వీపర్లు, స్కావెంజర్ల స్థానం తీసుకోలేరు: యనమల ప్రవీణ్ కుమార్
- జీవో ఉపసంహరించాలని ఆందోళన
  : న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది



ములుగు (ప్రశ్న న్యూస) ఏటూరు నాగారం కన్నయి గూడెం ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ల ఉద్యోగాలను తొలగించి, వారి స్థానంలో పార్ట్ టైం స్వీపర్లను నియమించాలనే ప్రభుత్వ నిర్ణయం పట్ల స్కావెంజర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2000 మంది స్కావెంజర్లు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.మండల విద్యాశాఖ అధికారులు ఈ మేరకు జీవోను అమలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రతి మండలంలో ఉన్న మూడు నుంచి నాలుగు మంది పార్ట్ టైం స్వీపర్లతోనే స్కావెంజర్ల స్థానాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ నిర్ణయం అన్యాయమని, పాఠశాలల పరిశుభ్రతపై తీవ్ర ప్రభావం చూపుతుందని స్కావెంజర్ల సంఘం నాయకులు అంటున్నారు.

### స్కావెంజర్లు, పార్ట్ టైం స్వీపర్లు పనివేళల్లో తేడా

ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు విధుల్లో ఉంటారు. బాత్రూమ్‌లు శుభ్రం చేయడం, పాఠశాల ఆవరణలో చెట్లకు నీళ్లు పోయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి బాధ్యతలన్నీ వారు నిర్వహిస్తుంటారు. వారు అక్కడే ఉండటం వల్ల పాఠశాల ఎప్పుడూ శుభ్రంగా ఉంటుందని వారి వాదన. దీనికి విరుద్ధంగా పార్ట్ టైం స్వీపర్లు రోజుకు కేవలం ఒక గంట మాత్రమే హాజరై ఇంటికి వెళ్లిపోతున్నారని స్కావెంజర్లు ఆరోపిస్తున్నారు. స్కావెంజర్లు చేసే పూర్తిస్థాయి పనిని పార్ట్ టైం స్వీపర్లు చేయలేరు. స్కావెంజర్లు లేకపోతే పాఠశాలలు అపరిశుభ్రంగా మారడం ఖాయం అని వారు పేర్కొన్నారు.

### జి ఓ వెనక్కి తీసుకోవాలి. యనమల ప్రవీణ్ కుమార్ డిమాండ్..

ఈ నేపథ్యంలో స్కావెంజర్ రాష్ట్ర నాయకుడు యనమల ప్రవీణ్ కుమార్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. వెంటనే సంబంధిత జీవోను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్లకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోలు దాసరి రమ, సభ్యులు కౌసల్య, నవీను, శ్రీరాముల లక్ష్మి, రాజేశ్వరి, ఉమారాణి, తిరుమల, రాధిక, ఎలేంద్ర, ములుగు జిల్లా నాయకుడు వాసం ఆదినారాయణతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్కావెంజర్లు హెచ్చరించారు.

# కన్నాయిగూడెం పాఠశాలల్లో
# ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థుల సంక్షేమే లక్ష్యం
- పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రతపై పీఓ దృష్టి
- బడిబాట కార్యక్రమం బలోపేతం చేయాలి
- ఉపాధ్యాయులకు పి వో లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశం.
- ఆశ్రమ హైస్కూల్‌లో =ూ ప్లాంట్, కిచెన్ గార్డెన్ తనిఖీ
- విద్య, ఆహారం, వసతిపై ప్రత్యేక దృష్టి
- కన్నాయిగూడెం మండలంలో ప్రాజెక్టు అధికారి ఆకస్మిక తనిఖీ



ఏటూరు నాగారం (ప్రశ్న న్యూస్) కన్నాయిగూడెం విద్యార్థుల సంక్షేమ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఐటీడీఏ ఏటూరునగరం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, శనివారం కన్నాయిగూడెం మండలంలోని రెండు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

### ఆశ్రమ్ హైస్కూల్‌లో పుస్తకాల పంపిణీపై ఆరా..

మొదటగా కన్నాయిగూడెం ఆశ్రమ హైస్కూల్ బాలుర పాఠశాలను పీఓ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు మరియు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ఆయన, పాఠ్యపుస్తకాల సరఫరా సక్రమంగా ఉందా, ప్రతి విద్యార్థికి పుస్తకాలు అందాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తాగునీటి సమస్యపై కూడా పీఓ దృష్టి సారించారు. పాఠశాలలోని ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరును, బోర్‌వెల్ ద్వారా నీటి సరఫరా స్థితిని స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదులు, వసతి గృహాలు, సిబ్బంది గదిని పరిశీలించి, నిర్వహణ తీరుపై అధికారులకు సూచనలు చేశారు.

### నాణ్యమైన భోజనం, కిచెన్ గార్డెన్‌పై ఆదేశాలు..

మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన పీఓ, పాఠశాల వంటగదిని తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే వంట జరుగుతుందా అని ఆరా తీశారు. విద్యార్థులకు సరిపడా పరిమాణంలో, ఆరోగ్యకరమైన ఆహారం తప్పనిసరిగా అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. అదే సమయంలో పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఎస్ఎస్‌సి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, వారి అభ్యసన సామర్థ్యం, పఠన నైపుణ్యాలు మరియు ప్రతిభను పరిశీలించారు.

విద్యతో పాటు విద్యార్థులకు లభిస్తున్న ఆహారం, వసతి, తాగునీరు, క్రీడలు మరియు ఇతర సహ-పాఠ్య కార్యకలాపాల గురించి విద్యార్థులను అడిగి వివరాలు సేకరించారు. పాఠశాల ఆవరణలో సర్వత్రా పరిశుభ్రత పాటించాలని ప్రధానోపాధ్యాయుడికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడిబాట' కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకొని, విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

### గంగుగూడెం ప్రాథమిక పాఠశాల తనిఖీ..

ఆశ్రమ్ స్కూల్ తనిఖీ అనంతరం, పీఓ గంగుగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కూడా సందర్శించారు. సిబ్బంది మరియు విద్యార్థుల హాజరు పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆ రోజు నమోదైన మొత్తం విద్యార్థుల సంఖ్య, హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలు సేకరించారు. పాఠశాల విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, వారి అభ్యసన పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. 'బడిబాట' కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తంగా ఈ ఆకస్మిక తనిఖీలు గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండేందుకు ఉపయోగపడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం
## : డ్రైవర్‌కు 10 ఏళ్ల కఠిన జైలు

పోక్సో కేసులో సంచలన తీర్పు: నిందితుడికి 10 ఏళ్లు ం 6 వేల జరిమానా

11 ఏళ్ల బాలికకు న్యాయం చేకూర్చిన ములుగు పోలీసులు

చిన్నారులపై ఆకృత్యాలు చేస్తే ఉపేక్ష లేదు: ఎస్పీ హెచ్చరిక

పటిష్ట సాక్ష్యాలతో నిందితుడికి శిక్ష: ములుగు పోక్సో కోర్టు తీర్పు



ములుగు( ప్రశ్న న్యూస్)11 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో నిందితుడికి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో నమోదైన క్రైమ్ నెం.60/2020 కేసులో, వాజేడు మండలం పూసూరు గ్రామానికి చెందిన కోరం వసంతరావు(36), వృత్తి రీత్యా డ్రైవర్, దోషిగా తేలాడు. భారతీయ శిక్షాస్మృతి, పోక్సో చట్టం సెక్షన్లు 8, 12 కింద విచారణ జరిపిన ములుగు ప్రధాన జిల్లా ఁ సెషన్స్ న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ 10 ఏళ్ల శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

### పోలీసుల చొరవతో న్యాయం

ఈ కేసులో మొదటి దర్యాప్తు అధికారిగా ఉన్న ఎస్ ఐ కె. తిరుపతి రావు ప్రస్తుతం వెంకటాపురం ఎస్ ఐ గా పనిచేస్తున్నారు. ఆయన శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పటిష్టంగా సేకరించి కేసును సమర్థంగా దర్యాప్తు చేశారు. జిల్లా పోలీసు శాఖ తరఫున కోర్టు మానిటరింగ్ అధికారి డీఎస్పీ డీసీఆర్‌బీ కిషోర్ కుమార్ నిరంతరం పర్యవేక్షించారు. కోర్టు లైజనింగ్ అధికారులు ఎస్ఐ జి. నాగరాజు, ఏఎస్ఐ ఎల్. కుమారస్వామి సమన్వయంతో పనిచేశారు. ప్రభుత్వం తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. రామ్ సింగ్ కేసును వాదించి నిందితుడికి శిక్ష పడేలా చేశారు. ప్రస్తుత వాజేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రమేష్, ఎస్‌హెచ్‌ఓ జె. సతీష్ కూడా ఈ ప్రక్రియలో కీలకంగా వ్యవహరించారు.జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారుల భద్రతే మా ప్రధాన లక్ష్యం. వారిపై ఆకృత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన అధికారుల బృందాన్ని ఆయన అభినందించారు.

మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించడంతో పాటు బాధితులకు న్యాయం అందించేందుకు ములుగు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని పోలీసు శాఖ తెలిపింది.

## సంప్రద హాస్పిటల్‌కు ప్రతిష్ఠాత్మక
## 'ఐఏఈ' హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డు

- నటి జయప్రద చేతుల మీదుగా పురస్కారం
  : నాణ్యమైన వైద్య సేవలకు దక్కిన గుర్తింపు
- అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది
  : సంప్రద హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సందీప్ పిన్నింటి




మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) వైద్య సేవల్లో తనదైన ముద్ర వేస్తూ దూసుకుపోతున్న మేడ్చల్ పట్టణంలోని సంప్రద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ - హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డును కైవసం చేసుకుంది. ఈ ఏడాది హెల్త్‌కేర్ రంగంలో రోగులకు అందించిన ఉత్తమ, నాణ్యమైన సేవలకు గుర్తింపుగా సంప్రద హాస్పిటల్‌ను ఈ అవార్డు వరించింది. నగరంలో వైభవంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంప్రద హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సందీప్ పిన్నింటి, డైరెక్టర్లు డాక్టర్ సాహితి, డాక్టర్ కిరణ్‌లకు ఆమె చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందజేశారు. సేవ, వ్యాపారం, నాయకత్వం, ఆవిష్కరణలు వంటి రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన సంస్థలను ప్రోత్సహించేందుకు ఇండియన్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ సంస్థ ప్రతి ఏటా ఈ అవార్డులను ప్రదానం చేస్తుంది. ఈ ఏడాది మేడ్చల్ సంప్రద హాస్పిటల్ సాధించిన ఈ విజయం ఆ ప్రాంత వైద్య రంగంలో ఒక మైలురాయి.

**అవార్డు విశేషాలు :**

మేడ్చల్ పట్టణంలో ఉన్న సంప్రద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఐఏఈ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రముఖ నటి, మాజీ ఎంపీ జయప్రద చేతుల మీదుగా డాక్టర్ సందీప్ పిన్నింటి (చైర్మన్), డాక్టర్ సాహితి, డాక్టర్ కిరణ్ (డైరెక్టర్లు) అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ సందీప్ పిన్నింటి మాట్లాడుతూ మేడ్చల్ పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత అత్యాధునికమైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని హాస్పిటల్ యాజమాన్యం ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేసింది. ఈ అవార్డు రావడం పట్ల హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తిమ్మాపూర్ పాఠశాలకు ప్రీ-ప్రైమరీ మంజూరు
# చేయకుంటే కలెక్టరేట్ ముట్టడి తప్పదు

**సర్పంచ్ పోచంపల్లి రాజు**

- **వారం రోజులుగా పోరాటం చేస్తున్నా స్పందించని విద్యాశాఖ అధికారులు**
- **తక్షణమే ప్రీ-ప్రైమరీ మంజూరు చేయాలని డిమాండ్**

గజ్వేల్( ప్రశ్న న్యూస్ ) సిద్దిపేట జిల్లా తిమ్మాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రీ-ప్రైమరీ (యూకేజీ) అనుమతులు మంజూరు చేయకుండా విద్యాశాఖ అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని గ్రామ సర్పంచ్ పోచంపల్లి రాజు ఆరోపించారు. వారం రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తిమ్మాపూర్ గ్రామంలో సుమారు 1,500 మంది జనాభా ఉండగా, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో గత ఏడాది యూడీఐఎస్‌ఈ పోర్టల్‌లో నమోదు చేసి యూకేజీ తరగతిని ప్రారంభించామని తెలిపారు. గత ఏడాది 8 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఏడాది ఇప్పటికే 13 మంది చేరారని, మరో 15 మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.గ్రామపంచాయతీ, విద్యా కమిటీ, ఉపాధ్యాయులు కలిసి చేపట్టిన ప్రత్యేక ప్రచారం వల్ల హైస్కూల్‌లో 35 మంది, ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వదిలి ప్రభుత్వ బడిలో చేరారని పేర్కొన్నారు. కేవలం ఐదారు మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ప్రీ-ప్రైమరీ అనుమతులు ఇచ్చి, ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న తిమ్మాపూర్ పాఠశాలను



విస్మరించడం అన్యాయమని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రీ-ప్రైమరీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఇప్పుడు మాట తప్పారని విమర్శించారు. తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌ను కలిసి వినతిపత్రం అందజేయగా, గతంలో అనుమతి పొందిన పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణయం స్థానిక డీఈఓ, ఎంఈఓ పరిధిలోనే ఉంటుందని తెలిపారని అన్నారు. అయినప్పటికీ స్థానిక అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు.వారం రోజుల్లోగా తిమ్మాపూర్ పాఠశాలకు ప్రీ-ప్రైమరీ మంజూరు ఉత్తర్వులు జారీ చేయకపోతే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్, డీఈఓ కార్యాలయాలను ముట్టడించి ఆందోళనను ఉధృతం చేస్తామని సర్పంచ్ పోచంపల్లి రాజు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ విద్యా కమిటీ అధ్యక్షుడు కొంతం కృష్ణంరాజు, సభ్యులు కొంతం కిష్టయ్య, వడ్లకొండ మహేష్, వార్డు సభ్యుడు వీరబత్తిని నవనీత్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును
## ఆహ్వానించిన పాములపర్తి గ్రామస్థులు



గజ్వేల్( ప్రశ్న న్యూస్ ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో జూలై 1వ తేదీ నుండి అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును గ్రామస్థులు ఆహ్వానించారు. శనివారం రోజున హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసంలో పాములపర్తి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రతిష్ఠాత్మక ఉత్సవాల వివరాలను ఆయనకు వివరించి, తప్పకుండా ఉత్సవాలకు రావాలని కోరారు. గ్రామస్థుల ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన హరీష్ రావు, మహోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరిపంతులు, మాజీ ఎంపీపీ పాండు గౌడ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, గ్రామ సర్పంచ్ భవాని బాలకృష్ణ, వార్డు సభ్యులు శ్రీను, మహేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ‘బ్లాస్ట్’ మూవీ రివ్యూ!



కోలీవుడ్ నుంచి ఒక యాక్షన్ థ్రిల్లర్ ఇటీవల థియేటర్లకు వచ్చింది. అర్జున్ .. అభిరామి .. ప్రీతి ముకుందన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఆ సినిమా పేరే ‘బ్లాస్ట్’. ఏజీఎస్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి సుభాష్ కె రాజ్ దర్శకత్వం వహించాడు. తెలుగులో ఈ సినిమాకి పెద్దగా పబ్లిసిటీ లేకపోవడం వలన, ఆశించిన స్థాయి రెస్పాన్స్ కనిపించలేదు. అయితే తమిళనాట మాత్రం ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. 18 కోట్లతో నిర్మితమైన ఈ సినిమా, ప్రపంచవ్యాప్తంగా 70 కోట్లకి పైగా వసూళ్లను సాధించింది. అలాంటి ఈ సినిమా 5 భాషల్లో ఈ నెల 25 నుంచి ‘నెట్ ఫ్లిక్స్’లో స్ట్రీమింగ్ అవుతోంది. రాజారామ్ (అర్జున్) అతని భార్య నీలవేణి (అభిరామి) కూతురు ‘నీల’ (ప్రీతీ ముకుందన్) తమ్ముడు ఈశ్వర్ ( వివేక్ ప్రసన్న) కలిసి నివసిస్తూ ఉంటారు. రాజారామ్ అతని భార్య ఇద్దరూ కూడా మార్షల్ ఆర్ట్స్ కుటుంబాల నుంచి వచ్చినవారే. ఇద్దరికీ మార్షల్ ఆర్ట్స్ లో మంచి ప్రవేశం ఉంటుంది. అందువలన తమ కూతురు ‘నీల’కి కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తారు. అవమానం .. అన్యాయం జరిగినప్పుడు ఎలా రియాక్ట్ కావాలనేది తండ్రి నుంచి ‘నీల’ నేర్చుకుంటుంది. రాజారామ్ చిన్న పిల్లలకు కరాటేలో శిక్షణ ఇస్తుంటాడు. ఆయన భార్య మిషన్ కుడుతుంటుంది. ‘నీల’ ఒక వైపున జాబ్ చేస్తూనే .. మరో వైపున మెడికల్ షాప్ లో బాబాయ్ కి సాయం చేస్తుంటుంది. ఇది ఇలా ఉండగా వరుణ్ దయాళన్ (జాన్ కొక్కేన్) 7వేల కోట్ల ప్రాజెక్టు ఒకటి ప్లాన్ చేస్తాడు. ఆ ప్రాజెక్టు కారణంగా 800 వందల కుటుంబాలు నివసించే ఒక చిన్నపాటి గ్రామం సమాధి అవుతుంది. ఆ ప్రాజెక్టు ముందుకు వెళ్లడానికి ఒక మినిస్టర్ కి వరుణ్ వెయ్యి కోట్లు లంచంగా ఇవ్వాల్సి వస్తుంది. వాటిని మినిస్టర్ ట్రస్ట్ పేరుతో ఉన్న ఎకౌంట్ కి ‘వైట్’ గా పంపించడం కోసం వరుణ్ ఏర్పాటు చేస్తాడు. అందుకోసం మూడు అంచెల పద్ధతిలో కృపాలన్ .. అబ్రహం .. శివ అనే ముగ్గురు అనుచరులను నియమిస్తాడు. ఆ వెయ్యి కోట్లకి సంబంధించిన ‘కోడ్’ గా ఒక 100 రూపాయల నోటు ఉంటుంది. అది అబ్రహం దగ్గర ఉంటుంది. అయితే ఒక చిన్న పొరపాటు కారణంగా అది ‘శివ’ పర్స్ లోకి వెళుతుంది. అనుకోకుండా పోలీసులకు పట్టుబడిన అబ్రహం, గాయాలతో అక్కడి నుంచి తప్పించుకుంటాడు. అతనికి అవసరమైన టాబ్లెట్స్ కోసం ఈశ్వర్ మెడికల్ షాప్ కి వెళ్లిన టోబీ, అక్కడున్న ‘నీల’తో గొడవ పడతాడు. అది కాస్తా కృపాలన్ గ్యాంగ్ రాజారామ్ ఇంటిని వెతుక్కుంటూ వచ్చేలా చేస్తుంది. రాజారామ్ ఫ్యామిలీ అంతా కలిసి ముగ్గురు రౌడీలను చంపేసి, గొయ్యితీసి పాతేస్తారు. ఆ ముగ్గురులో శివ ఒకడు .. అతని జేబులోని పర్సులోనే వెయ్యి కోట్లకి సంబంధించిన 100 నోటు ఉంటుంది. ఆ 100 నోటు కోసం వరుణ్ రంగంలోకి దిగుతాడు. ఫలితంగా రాజారామ్ ఫ్యామిలీ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందనేది మిగతా కథ. ఈ కథ మొదలైనప్పుడు .. ఓ తండ్రీ కూతుళ్ల అనుబంధానికి సంబంధించిన ఒక ఎమోషనల్ డ్రామా అనిపిస్తుంది. తమ పని తాము చేసుకుపోతున్న ఒక మిడిల్ క్లాస్ ఫ్యామిలీ చుట్టూ తిరిగే కథగా కనిపిస్తుంది. ఆ తరువాత మాఫియా .. రాజకీయాలు కలిసి ఒక ప్రమాదకరమైన ప్రాజెక్టు దిశగా కదలడం మొదలవుతుంది. వాళ్లకి సంబంధించిన ఆ వ్యూహంలోకి తమ ప్రమేయం లేకుండానే హీరో ఫ్యామిలీ ఎంటర్ కావడం .. అది చాలా సామాన్యమైన ఫ్యామిలీనే అనుకుని విలన్ గ్యాంగ్ ఆ ఫ్యామిలీని ఎటాక్ చేయడం ఈ కథలో ఆసక్తిని రేకెత్తించే అంశంగా మారుతుంది. విలన్ తలపెట్టిన 7 వేల కోట్ల ప్రాజెక్టు .. అందులో వెయ్యి కోట్లను లంచంగా అడిగిన రాజకీయనాయకుడు.

ఈ ఇద్దరి పనులతో ముడిపడిన ఒక వందరూపాయల ‘నోటు’. ఈ మూడు అంశాలు ఈ కథలో చాలా కీలకమైనవిగా కనిపిస్తాయి. అంచెలంచెలుగా విలన్ అనుచరులు .. విలన్ నేరుగా రంగంలోకి దిగే తీరు ప్రేక్షకులను అలా కూర్చోబెట్టేస్తుంది. తండ్రీ .. తల్లీ .. కూతురు తమ మార్షల్ ఆర్ట్స్ తో విలన్ గ్యాంగ్ ను ఎదుర్కొనే తీరు, అందుకు సంబంధించిన ఫైట్స్ ను కంపోజ్ చేసిన విధానం మెప్పిస్తుంది. సినిమా ఇంకా 37 నిమిషాల నిడివి ఉందనగా ఇక ఈ కథ ఊపిరి తీసుకోనీయదు. స్క్రీన్ ప్లే లోని గొప్పతనం ఇక్కడి నుంచి మరింత బయటపడుతుంది. హీరో ఇంటిలోకి అబ్రహం ఎంట్రీ ఇవ్వడం, ఒక విలన్ ను వెతుక్కుంటూ వెళ్లి బంధించడం .. అదే సమయంలో వెతుక్కుంటూ వచ్చిన మరో విలన్ బంధించడం, హీరో ఎవరనేది విలన్, అతను ఎవరనేది హీరో ఒకే సమయంలో గుర్తించడం, అందుకు సంబంధించిన యాక్షన్ సీక్వెన్స్ లు ఆడియన్స్ కి థ్రిల్ ను కలిగిస్తాయి. ప్రీ క్లైమాక్స్ .. క్లైమాక్స్ దృశ్యాలు ఆడియన్స్ ను కదలనీయకుండా చేస్తాయి. అర్జున్ .. అభిరామి .. ప్రీతీ ముకుందన్ నటన ఈ సినిమాకి హైలైట్ అని చెప్పాలి. అలాగే విలన్ పాత్రలను చేసిన వారు కూడా ఆయా సన్నివేశాలను అలా నిలబెట్టేశారు. అరుణ్ రాధాకృష్ణన్ ఫొటోగ్రఫీ .. రవి బస్రూర్ నేపథ్య సంగీతం .. ప్రదీప్ రాఘవ్ ఎడిటింగ్ ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళ్లాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కథ .. స్క్రీన్ ప్లే .. యాక్షన్ సీన్స్ .. ఎమోషనల్ డ్రామా మంచి మార్కులను రాబడతాయి. ఓటీటీలో ఈ సినిమా చూసిన తరువాత, ఇంత ఇంట్రెస్టింగ్ కంటెంట్ ను థియేటర్లలో మిస్సయ్యామని మాత్రం తప్పకుండా అనిపిస్తుంది “మనవాళ్లకు మాత్రమే కాదు, మనచుట్టూ ఉన్నవారిలో ఎవరికి అన్యాయం జరిగినా ప్రశ్నించాలి .. అలాంటివారి తరఫున పోరాడాలి” అనే సందేశంతో తెరకెక్కిన సినిమా ఇది. బలమైన కథాకథనాలతో, ఆద్యంతం అలరించే యాక్షన్ .. ఎమోషనల్ సన్నివేశాలతో ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మని తమని తాము రక్షించుకోవడం కోసం మార్షల్ ఆర్ట్స్ అవసరం. ఇతరులను రక్షించాలంటే మార్షల్ ఆర్ట్స్ తో పాటు మానవత్వం కూడా అవసరమనే సందేశంతో కూడిన ఈ కంటెంట్ చాలా రోజుల పాటు గుర్తుండిపోతుంది.



## ఇలాంటి ఇంటర్వెల్ చూడలేదు!


“దీవాన’ కేవలం లవ్‌స్టోరీనే కాదు. ఇందులో జీవితం తాలూకు అనేక విషయాల్ని చర్చించారు. ప్రతీ ఒక్కరూ ఈ సినిమాను చూసి ప్రోత్సహించాలి’ అన్నారు హీరో శ్రీవిష్ణు. హర్షిత్‌రెడ్డి, స్నేహ మణిమేగలై జంటగా శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మించిన ‘దీవాన’ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీవిష్ణు అతిథిగా థాంక్స్‌మీట్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు సినిమాల్లో ఇలాంటి ఇంటర్వెల్‌ను తాను చూడలేదని, అలా ఎందుకు చేశాడని దర్శకుడి మీద కోపం వచ్చిందన్నారు. ఈ సినిమాలోని ప్రతీ పాత్రను ప్రేక్షకులు గుర్తుపెట్టుకుంటున్నారని, మొదటివారం తర్వాత కూడా 70శాతం ఆక్యుపెన్సీ ఉండటం సినిమా విజయానికి నిదర్శనమని హీరో హర్షిత్ రెడ్డి అన్నారు. పెళ్లిచూపులు, కేరాఫ్ కంచరపాలెం తరహాలో చాలా అరుదుగా వచ్చే సినిమా ఇదని, ఇప్పట్లో ఓటీటీలో రిలీజ్ చేయడం లేదని, ప్రేక్షకులు థియేటర్లో చూసి ఫీల్ అవ్వాలని నిర్మాతలు కోరారు. ఇప్పటివరకు ఏ భాషలో రాని కథ ఇదని, బిగ్‌స్క్రీన్‌లోనే చూడాల్సిన సినిమా ఇదని దర్శకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## వీరనాగ.. రహస్య రుద్ర సైన్యమే..!



ప్రసిద్ధ దేవాలయాల్లో నిక్షిప్తమై ఉండే నేలమాళిగలు, వాటిలో దాగుండే నిధి నిక్షేపాలు, వాటి వెనుక రహస్యాలు, దైవ నిర్ణయాలు.. తదితర అంశాల మేళవింపుగా రూపొందుతున్న పానిండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ ‘నాగబంధం’. విరాట్‌కర్ణ కథానాయకుడిగా, అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మాతలు. నభా నటేష్, ఐశ్వర్యమీనన్ కథానాయికలు. జులై 3న సినిమా విడుదల కానున్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. తాజాగా శుక్రవారం ఈ సినిమా నుంచి ‘వీరనాగ.. రహస్య రుద్ర సైన్యమే... వీరనాగ సహస్ర కర్మయోగమే..’ అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేశారు. శ్రీహర్ష ఈమని రాసిన ఈ పాటను జునైద్ కుమార్–అభే స్వరపరచగా, దీపక్ బ్లూ ఆలపించారు. నాగసాధువుల ఆధ్యాత్మిక తాండవాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. కైలాస పర్వత ప్రాంతాలు, నాగసాధువుల తాండవం విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పిస్తాయని, ఈ పాటలోని సినిమాటోగ్రఫీ, విజువల్స్.. ఓ దివ్యదర్శనాన్ని తలపిస్తాయని, నాగసాధుగా విరాట్‌కర్ణ తాండవం, ఆయన లుక్, బాడీ లాంగ్వేజ్, స్క్రీన్‌ప్రెజెన్స్ ఆడియన్స్‌ని కట్టి పడేస్తాయని మేకర్స్ తెలిపారు. జగపతిబాబు, మహేశ్ మంజ్రేకర్, మురళీశర్మ, దక్ష నాగార్కర్ ఇందులో కీలక పాత్రధారులు.

## దర్శకుడు భాగ్యరాజ్ మృతి



చెన్నై సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. తమిళ దర్శకుడు నటుడు భాగ్యరాజ్ (73) కన్నుమూసారు. గుండెపోటు కారణంగా అయన మరణించారు. చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అయన నటుడిగా, దర్శకుడిగా, రైటర్ గా, స్వరకర్తగా, నిర్మాతగా పలు సినిమాలు అందించారు.తమిళ చిత్ర పరిశ్రమలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగాంచిన భాగ్యరాజ్ ను ఇండియన్ సినిమాలో ‘కింగ్ ఆఫ్ స్క్రీన్ ప్లే’ అని పిలుస్తుంటారు . తెలుగులో అల్లరి నరేశ్ నటించిన పెళ్లైంది కానీ’ సినిమాకు డైరెక్టర్ గా వ్యవహరించారు. ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, అబ్బాయి గారు సినిమాలకు స్క్రిప్ట్ అందించారు. తెలుగులో భాగ్యరాజ్ చివరి చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కుబేర.మూడు రోజుల కిందట గోవాలో కుష్బూ కూతురి పెళ్లికి హాజరయిన భాగ్యరాజ్ హఠాన్మరణంతో తమిళ సినీ లోకం ఒక్కసారిగాభ్రాంతికి గురైంది. ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న భాగ్యరాజ్ చిత్ర పరిశ్రమకు తీరని లోటు. భాగ్యరాజ్ మరణవార్త తెలియగానే కోలీవుడ్తో పాటు సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. భాగ్యరాజ్ కు శరణ్య భాగ్యరాజ్ (కుమార్తె), శంతను భాగ్యరాజ్( కుమారుడు) ఉన్నారు. పారిజాతం అనే సినిమాతో శరణ్య, సక్కరకట్టి అనే సినిమాతో శంతను సినీరంగంలో ప్రవేశించారు.

### విడుదలకు ముందే ప్రకంపనలు సృష్టిస్తున్న

## హాలీవుడ్ చిత్రం ‘ఒడిస్సీ’



ప్రఖ్యాత హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తన నూతన చిత్రంతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ‘ది ఒడిస్సీ’ చిత్రం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐమ్యాక్స్ స్క్రీన్లన్నింటినీ ప్రత్యేకంగా కేటాయించారు. దీని ప్రభావంతో, జులై 31న విడుదల కానున్న మార్వెల్ చిత్రం ‘స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే’కు ప్రారంభ వారంలో ఐమ్యాక్స్ థియేటర్లు లభించని పరిస్థితి నెలకొంది. ప్రాచీన గ్రీకు రచయిత హోమర్ రచించిన ప్రాచీన గాథ ఆధారంగా రూపొందిన ‘ది ఒడిస్సీ’లో మ్యాట్ డామన్ గ్రీకు రాజు ఒడిస్సియస్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను పూర్తిగా ఐమ్యాక్స్ ఫిల్మ్ కెమెరాలతో చిత్రీకరించారు. ఈ ఘనత సాధించిన తొలి ఫీచర్ ఫిల్మ్‌గా ఇది చరిత్ర సృష్టించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా నోలన్, ఐమ్యాక్స్ సంస్థ సంయుక్తంగా కృషి చేసి ఈ సాంకేతిక మైలురాయిని అధిగమించారు. ఈ కారణం చేతనే ప్రీమియం థియేటర్లలో ఈ చిత్రానికి అగ్ర ప్రాధాన్యత లభించింది. జులై 17న విడుదల కానున్న ‘ది ఒడిస్సీ’ సుమారు మూడు వారాల పాటు ఐమ్యాక్స్ స్క్రీన్లపై ఏకచత్రాధిపత్యం వహించనుంది. భారత్‌లో కూడా ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. దీంతో ‘స్పైడర్ మ్యాన్’ చిత్రం ఐమ్యాక్స్‌కు బదులుగా స్క్రీన్‌ఎక్స్, 4డీఎక్స్, డాల్బీ సినిమా వంటి ఇతర ప్రీమియం ఫార్మాట్లలో విడుదల కానుంది. వాస్తవానికి స్పైడర్ మ్యాన్ చిత్రాన్ని కూడా ఐమ్యాక్స్‌కు అనువైన 1.90:1 యాస్పెక్ట్ రేషియోలో చిత్రీకరించడం గమనార్హం. ఐమ్యాక్స్ స్క్రీన్లు దక్కకపోయినప్పటికీ, ‘స్పైడర్ మ్యాన్’ అడ్వాన్స్ బుకింగ్స్ పలు దేశాల్లో రికార్డులను సృష్టిస్తున్నాయి. గతంలో నోలన్ తెరకెక్కించిన ‘ఓపెన్‌హైమర్’ విడుదల సమయంలోనూ ఇలాంటి ఆసక్తికర పోటీనే నెలకొంది. మరోవైపు ‘ది ఒడిస్సీ’లో మ్యాట్ డామన్‌తో పాటు టామ్ హాలండ్, అన్నేహాథవే, రాబర్ట్ ప్యాటిన్సన్, జెండాయా వంటి భారీ తారాగణం నటిస్తోంది.

## ‘మా ఇంటి బంగారం 2’కి గ్రీన్ సిగ్నల్.. సక్సెస్ మీట్‌లో బిగ్ అనౌన్స్‌మెంట్ చేసిన రాజ్ నిడిమోరు




స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ‘మా ఇంటి బంగారం’ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ భారీ వసూళ్లు రాబట్టింది. సినిమా సాధించిన ఈ విజయోత్సాహంలో చిత్ర బృందం వైజాగ్‌లో గ్రాండ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయితే ఈ వేడుకలో అందరి దృష్టిని ఆకర్షించిన విషయం ‘మా ఇంటి బంగారం’ సీక్వెల్‌పై వచ్చిన అధికారిక ప్రకటన. చిత్ర రచయిత, సమంత భర్త రాజ్ నిడిమోరు మాట్లాడుతూ.. ప్రేక్షకుల స్పందన చూసి తాము ఎంతో ఆనందంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రేక్షకులను ఉద్దేశించి, “మా ఇంటి బంగారం పార్ట్–2 వస్తే చూస్తారా?” అని ప్రశ్నించారు. వెంటనే సభా ప్రాంగణం మొత్తం చప్పట్లతో, కేరింతలతో మార్మోగిపోయింది.

అభిమానుల నుంచి వచ్చిన ఈ భారీ స్పందనతో రాజ్ నిడిమోరు ‘మా ఇంటి బంగారం 2’ను అధికారికంగా ప్రకటించారు. “ఇప్పటికే నా మైండ్‌లో సీక్వెల్‌కు సంబంధించిన ఓ అద్భుతమైన ఐడియా ఉంది. మరో రెండేళ్లలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం. ఇదే టీమ్‌తో పార్ట్–2 రూపొందుతుంది” అని ఆయన వెల్లడించారు. సాధారణంగా ఒక సినిమా పూర్తయ్యాక దానికి సీక్వెల్ చేయాలనే ఆలోచన తనకు ఎప్పుడూ రాలేదని, కానీ ‘మా ఇంటి బంగారం’ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని రాజ్ చెప్పారు. ఈ కథలో ఇంకా చెప్పాల్సిన ఎన్నో విషయాలు ఉన్నాయి. ప్రేక్షకులు ఈ పాత్రలను ఎంతో ప్రేమించారు. అందుకే ఈ కథను మరింత పెద్ద స్థాయిలో కొనసాగించాలని అనిపించింది. ఒక సినిమాకు పార్ట్–2 చేయాలనే ఇన్స్పిరేషన్ నాకు కలగడం ఇదే తొలిసారి అని ఆయన తెలిపారు.పార్ట్–2లో మరిన్ని ఆసక్తికరమైన పాత్రలు, కొత్త ట్విస్టులు ఉండబోతున్నాయని రాజ్ నిడిమోరు సంకేతాలు ఇచ్చారు. మా ఇంటి బంగారం 2 డబుల్ ఫన్, డబుల్ ఎక్సైట్‌మెంట్‌తో ఉంటుంది. మొదటి భాగాన్ని మించిన వినోదాన్ని అందించేలా కథను సిద్ధం చేస్తున్నాం అని ఆయన చెప్పారు. ‘మా ఇంటి బంగారం’ విజయంతో ఇప్పటికే సంబరాల్లో ఉన్న సమంత అభిమానులకు ఇప్పుడు సీక్వెల్ ప్రకటన మరింత ఆనందాన్ని ఇచ్చింది. సోషల్ మీడియాలో ‘మా ఇంటి బంగారం 2’ హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. మరోసారి సమంత–నందిని రెడ్డి–రాజ్ నిడిమోరు కాంబినేషన్ మ్యాజిక్ చూడబోతున్నామంటూ అభిమానులు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఇక అధికారిక ప్రకటన రావడంతో ‘మా ఇంటి బంగారం 2’పై ఇప్పటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. రాబోయే రెండేళ్లలో ఈ సీక్వెల్ ఎలా ఉండబోతోందో తెలుసుకోవాలని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

- నీట్ పేపర్ లీకేజీపై బాధ్యత వహిస్తూ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- యూత్ కాంగ్రెస్ జిల్లాధ్యక్షులు : డాక్టర్ కౌడగాని వెంకటేష్
- నీట్ పేపర్ లీకేజీపై సిరిసిల్లలో యువజన కాంగ్రెస్ నిరసన



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై నిరసనగా యువజన కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కౌడగాని వెంకటేష్ ఆధ్వర్యంలో సిరిసిల్ల బ్రిడ్జిపై నిరసన చేపట్టి బైఠాయించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు చుక్కా రాజశేఖర్ మాట్లాడుతూ 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడిందని ఆరోపించారు. బీజేపీ పాలనలో అనేక పరీక్ష పత్రాలు లీక్ అయ్యాయని, మంత్రి రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్, రాష్ట్ర అధికార ప్రతినిధులు రెడ్డిమళ్ళ భాను, గుడిసె ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగం మురళి, శేఖర్ శౌర్య నాయక్, ఎడ్ల తిరుపతి, మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు పోగుల దేవరాజు రెడ్డి, మండల అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, గంగోల్ల స్వామి, అలాగే చుక్క రామస్వామి, దండుగుల శేఖర్, నక్క సాయి, ఎం.డి. సోహెల్, నక్క నవీన్, శ్యాగ కుమార్, రాగుల చరణ్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# 'పాంచజన్యం' హామీలకు ఆకర్షితులై టీఆర్ఎస్ లో చేరికలు

- జిల్లాలో టీఆర్ఎస్ కు పెరుగుతున్న ఆదరణ
- కవితక్క నాయకత్వంపై విశ్వాసంతో టీఆర్ఎస్ లో భారీగా చేరికలు
- తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇంచార్జి : మజీద్






సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ బలోపేతానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ముందుకు వస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ భవన్‌లో పార్టీ అధినేత కవితక్క సమక్షంలో వేములవాడ,ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన సుమారు వంద మంది టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కవితక్క పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికలు టీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి మజీద్ ఆధ్వర్యంలో జరిగాయి. మండల నాయకులు కదిరే భాస్కర్,జావీద్,దేవరాజు, కనకయ్య,రాజేష్,రేణుక, అశోక్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి తమ అనుచరులతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ, టీఆర్ఎస్ అధినేత కవితక్క ప్రకటించిన 'పాంచజన్యం' కార్యక్రమంలోని ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి--ఉద్యోగ అవకాశాలు, 'రైతే రాజు', సామాజిక న్యాయం వంటి అంశాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఈ పథకాలు అమలులోకి వస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కవితక్క నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఆమె రాష్ట్ర తొలి మహిళా ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష ప్రజల్లో పెరుగుతోందని మజీద్ అన్నారు. టీఆర్ఎస్ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై విశ్వాసంతోనే ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

టీఆర్ఎస్ పార్టీలో చేరాలనుకునే వారు నేరుగా 9441377068 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా ఇంచార్జి మజీద్ విజ్ఞప్తి చేశారు.

# నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం

-బీజేపీ మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం

- మిడ్ మానేరు నిర్వాసితులకు న్యాయం చేయాలని బీజేపీ డిమాండ్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ నేతృత్వంలో మిడ్ మానేరు (శ్రీ రాజరాజేశ్వర జలాశయం)ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ, మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ విఫలమయ్యాయని ఆరోపించారు. పరిహారం, పునరావాసం, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు హామీలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, ముంపు గ్రామాల ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, అన్నిమల్ల మోహన్ బాబు, కందారపు వెంకటేష్, మండల కార్యదర్శి పెంచాల మహేష్, యువమోర్చా మండల అధ్యక్షుడు శరత్ చంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సుంకపాక ప్రభు, సీనియర్ నాయకులు సారంపల్లి రాజు, స్వామి కుమార్, ఎర్ర శ్రీకాంత్, కదిరి నాగరాజు, మైలారం శ్రీనివాస్, రజనీకాంత్, తిరుపతి, మధుకర్, నిఖిల్తో పాటు ముంపు గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కుట్ర

- భద్రత తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

-ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ జేఏసీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి : కొంకటి శేఖర్



కరీంనగర్ (ప్రశ్న న్యూస్)విశ్రాంత ఐపీఎస్ అధికారి, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ జేఏసీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి కొంకటి శేఖర్ ఆరోపించారు. కరీంనగర్‌లో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, గన్‌మెన్‌లను తొలగించడం కేవలం ఒక వ్యక్తిపై చర్య మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల గొంతుకను అణిచివేసే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. 26 సంవత్సరాల పాటు ఐపీఎస్ అధికారిగా దేశ సేవలో పనిచేసిన ప్రవీణ్ కుమార్‌కు రాష్ట్రపతి పోలీసు పతకం సహా పలు గౌరవాలు లభించాయని, అలాంటి అధికారిపై కక్షపూరిత చర్యలు సరికావని అన్నారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై వేధింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించే నాయకుడికి భద్రతను తగ్గించే నిర్ణయం ఎందుకు తీసుకున్నారో ముఖ్యమంత్రి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఏదైనా అపాయం జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడికి సంబంధించిన అంశంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించిన తర్వాతే ఆయనపై కక్షసాధింపు చర్యలు ప్రారంభమయ్యాయని కూడా కొంకటి శేఖర్ ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు గుడిసె విష్ణు, చుక్క శ్రీనివాస్, కల్లెపల్లి తిరుపతి, కల్లెపల్లి అరవింద్, బొంకూరి మోహన్, చిట్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ సర్వేతో అసలైన లబ్ధిదారుల గుర్తింపు సాధ్యం

- ప్రభుత్వ సర్వేకు ప్రజల సహకారం అవసరం
- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు : మల్లెల లక్ష్మణ్
- భీంగల్ మండలంలో జోరుగా ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ




భీంగల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా భీంగల్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఇంటింటికీ పత్రాల పంపిణీ కార్యక్రమం విస్తృతంగా కొనసాగింది. చేంగల్, ముచ్కూర్, బెజ్జోర, పిప్రి, పెద్దమ్మకాడి తండా, గోనుగోపుల తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అరిగెల జనార్ధన్ పర్యటించి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి చేరుకొని పత్రాలను అందజేస్తున్న తీరును పరిశీలించిన వారు, అర్హులైన ప్రతి కుటుంబానికి పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివరాల నమోదులో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అలాగే గ్రామస్తులతో మాట్లాడి ఎస్ఐఆర్ సర్వే ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం ప్రభుత్వానికి అందుతుందని, దాని ఆధారంగా సంక్షేమ పథకాల అమలులో నిజమైన లబ్ధిదారులను గుర్తించడం సులభమవుతుందని వారు తెలిపారు. అలాగే గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నిర్ణయించడం వంటి అంశాల్లో ఈ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఒక ఆర్థిక భరోసా

- అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముత్యాల సునీల్ కుమార్

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు : తెడ్డు అశోక్


- సునీల్ కుమార్ ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు-పంపిణీ



భీంగల్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన ఓరగంటి గంగాధర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తెడ్డు అశోక్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా తెడ్డు అశోక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పేదలు, అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయించడంలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుంటూ ప్రజలకు సేవ చేస్తున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారుడు ఓరగంటి గంగాధర్ మాట్లాడుతూ, తనకు సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే చెక్కు మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురారి,లింబాద్రి,రాజు,అవినాష్,చిన్న కిష్ట గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్‌లో పోచమ్మ తల్లి ఆలయంలో పాత విగ్రహానికి శాస్త్రోక్తంగా వీడ్కోలు


- వైభవంగా పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు ఏర్పాట్లు
- జూలై 03 - 05 వరకు పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు
- విలాసాగర్ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో శనివారం పాత విగ్రహాన్ని శాస్త్రోక్తంగా తొలగించే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహించగా, గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ, శ్రీ పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను జూలై 3 నుంచి 5వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు. మహోత్సవాల నిర్వహణలో గ్రామ ప్రజలు, యువత, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిష్ఠాపన ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ సర్వే విజయవంతానికి ప్రజల సహకారం అవసరం

- కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు : తెడ్డు అశోక్
- ముచ్కూర్‌లో ఎస్ఐఆర్ సర్వే పత్రాల పంపిణీ



భీంగల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలో శనివారం సర్వే ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు తెడ్డు అశోక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సర్వే పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించిన నాయకులు ప్రతి అర్హ కుటుంబానికి ఎన్యుమరేషన్ పత్రాలు చేరేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజల వివరాలను నమోదు చేసే సమయంలో పూర్తి పారదర్శకత పాటించి ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సర్వే నిర్వహించాలని కోరారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన వారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేందుకు ఎస్ఐఆర్ సర్వే కీలకమని వివరించారు. ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా సర్వేలో పాల్గొని అవసరమైన వివరాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురారి, లింబాద్రి, రాజు, అవినాష్, చిన్న కిష్ట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రిలో యాంటీ వెనమ్ లేదా.?

## పాముకాటుతో మరో ప్రాణం బలి

- ఏటూరునాగారం ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యం
- వైద్యం అందక అమాయకుడి మృతి
- 30 మంది డాక్టర్లు కాగితాలపైనే
- ముగ్గురితో నడిచే 100 పడకల దవాఖాన
- ములుగు రోగులను వరంగల్‌కే సాగనంపుడు
- గిరిజన ప్రాంత ఆసుపత్రుల పై ప్రభుత్వ నిర్లక్ష్యం బట్టబయలు
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- జిల్లాలో ఆదివాసుల ఆరోగ్యం ప్రశ్నార్థకం
- ఎమ్మెల్యే పట్టించుకోరు, జిల్లా మంత్రి అసలే పట్టించుకోరు
- ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా.?






**ఏటూరు నాగారం (ప్రశ్న న్యూస్)** ఏటూరు నాగారం చెప్పుకోవడానికి మాత్రమే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి. కానీ పాము కరిస్తే వేయించడానికి కనీసం యాంటీ వెనమ్ ఇంజెక్షన్ లేదా.? వైద్యుల నిర్లక్ష్యం, సిబ్బంది కొరతతో ఆదివాసు ప్రాంత ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. తాజాగా మరో అమాయకుడు ఈ బాధ్యతారాహిత్యపు వ్యవస్థకు బలైపోయాడు.

### ఘటన వివరాలు:

కన్నాయి గూడెం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పల్ల రాంబాబు గురువారం మధ్యాహ్నం ఇంట్లో కుర్చీలో కూర్చొని ఉండగా నాగుపాము కాటు వేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్‌లో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ అక్కడికి వెళ్లాక నిజం తెలిసింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అని బోర్డులున్న ఆసుపత్రిలో పాముకాటు మందు అందుబాటులో లేదు. సరైన వైద్యం అందకపోవడంతో చికిత్స పొందుతూ రాంబాబు కన్నుమూసినట్లు గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషాద ఘటనతో సింగారం గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.

### కాగితాలపై 30 మంది, విధుల్లో ముగ్గురే..

ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఏటూరునాగారం ఆసుపత్రిలో 30 మంది డాక్టర్లు ఉండాల్సి ఉంది. కానీ విధులకు హాజరయ్యేది ముగ్గురు నలుగురు మాత్రమేనని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. చిన్న జ్వరం వచ్చినా, చిన్న గాయమైనా వెంటనే ములుగు లేదా వరంగల్ తీసుకెళ్లండి అని డాక్టర్లు చేతులు దులుపుకుంటున్నారని చికిత్స మాత్రం చేయడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. 100 పడకల హంగామా ఉన్నా, కనీస ప్రాథమిక వైద్య సదుపాయాలు కూడా అందించకపోవడంతో గిరిజనులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పాముకాటు, ప్రసవం, ప్రమాదాలు వంటి అత్యవసర కేసుల్లో కూడా రోగులను 70-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న వరంగల్‌కు రిఫర్ చేయడం పరిపాటిగా మారింది. ఆ లోపే చాలా మంది దారిలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటప్పుడు మరి ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం ఎందుకని ఉండి కూడా ఎవరికి ఉపయోగపడడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అధ్వాన్న స్థితిలో ఆసుపత్రి నిర్వహించడం చూస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి నిద్రపోతున్నారా.? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఇలాంటివి ఎన్నో... ఇప్పటికైన ఆరోగ్యశాఖ మంత్రి స్పందించాలి

రాంబాబు మృతి ఒక్కటే కాదు. వైద్యం అందక, రిఫర్ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఈ ప్రాంతంలో లెక్కలేనన్ని ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి వెంటనే స్పందించి, కాగితాలపై ఉన్న డాక్టర్లను విధుల్లోకి రప్పించాలని, ఆసుపత్రిలో అత్యవసర మందులు, పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రాణాలు పోయిన తర్వాత సంతాపం తెలిపి చేతులు దులుపుకోవడం ప్రజాసేవ కాదు, మారుమూల గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్యం అందించే బాధ్యతను ప్రభుత్వం నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.


# మాతృత్వానికే తీరని కళంకం

- ఒకవైపు 'మాతృదేవోభవ'.. మరోవైపు ఈ 'కీసర' పిశాచి
- బిడ్డల కోసం ప్రాణాలర్పించిన 'శారద' ఎక్కడ.?
- అక్రమ సంబంధం కోసం కన్నకొడుకును చంపిన 'జ్యోతి' ఎక్కడ.?
- కలియుగంలో మలినావుతున్న మాతృప్రేమ

(ప్రశ్న న్యూస్- మేడ్చల్ ప్రతినిధి ప్రతేక కథనం )



తల్లి చేతిలో హత్యకు గురైన కుమారుడు( సర్కిల్ లో)



రంగా జ్యోతి ప్రియుడు నవీన్ ( ఫైల్ ఫోటో)



కన్న కొడుకు మృతికి కారణమైన తల్లి జ్యోతి( ఫైల్ ఫోటో)

అమ్మ... ఈ రెండక్షరాల పిలుపులో ఒక సృష్టి దాగుంది. బిడ్డ ఏడిస్తే కడుపు కోసిపోయే వేదన ఉంది. తన ప్రాణం పోతున్నా సరే, తన పిల్లలు క్షేమంగా ఉండాలని కోరుకునే అమృతం ఉంది. వెండితెరపై 'మాతృదేవోభవ' సినిమాలో నటి మాధవి (శారద పాత్ర) క్యాన్సర్ మహమ్మారితో తను చనిపోతూ కూడా, తన నలుగురు పిల్లల భవిష్యత్తు కోసం పడిన ఆరాటం, వారిని మంచివారికి దత్తత ఇచ్చి కనుమూసిన తీరు థియేటర్లలో కోట్లాది మంది చేత కన్నీళ్లు పెట్టించింది. కన్నపిల్లల రక్షణ కోసం ప్రాణాలనే తృణప్రాయంగా వదిలేసే అమ్మలున్న ఈ సమాజంలోనే... కీసరలో జరిగిన ఒక ఘోరం మాతృత్వానికే మాయని మచ్చ తెచ్చింది. తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని రెండేళ్ల పసికందును కన్నతల్లే ప్రియుడితో కలిసి నేలకేసి కొట్టి చంపిన ఉదంతం వింటుంటే... "ఈమె అసలు మనిషేనా? ఈమె గర్భాన పుట్టడమే ఆ పసివాడు చేసిన పాపమా?" అని ప్రతి ఒక్కరి గుండె రగులుతోంది.

### మాతృదేవోభవ' శారద ఒక ధ్రువతారైతే.. ఈమె ఒక కటిక చీకటి

తెలుగు సమాజంలో మాతృత్వానికి నిఘంటువు లాంటి సినిమా 'మాతృదేవోభవ'. ఆ సినిమాలో భర్త చనిపోయి, తను కూడా మృత్యువుకు దగ్గరవుతున్న వేళ... ఆ తల్లి పడిన తపన అంతా ఇంతా కాదు.
పిల్లలు అనాథలు కాకూడదని, సమాజంలో చెడిపోకూడదని ప్రతి ఒక్కరినీ వెతికి వెతికి మంచి చేతుల్లో పెడుతుంది. చివరికి చిన్న కూతురిని అప్పగించే క్రమంలో తన ప్రాణం పోతున్నా, బిడ్డ క్షేమమే శ్వాసగా కన్నుమూస్తుంది. ఆ సినిమా చూసి ముక్కుపచ్చలారని పిల్లలు కూడా అమ్మ ప్రేమకు దాసోహమయ్యారు. కానీ, కీసరలో జరిగిన ఘోరంలో రంగా జ్యోతి అనే కన్నతల్లి ప్రవర్తించిన తీరు చూస్తే 'మాతృత్వం' అనే పదమే సిగ్గుతో తలదించుకుంటుంది. కళ్లముందే నడకలు నేరుస్తున్న రెండేళ్ల కొడుకు రంగా హరికృష్ణ... తన కామ సుఖాలకు, అక్రమ బంధానికి అడ్డుగా ఉన్నాడని భావించింది. ప్రియుడు నవీన్ ఆ పసిగుడ్డును కాళ్లు పట్టి నేలకేసి కొడుతుంటే... కాపాడాల్సిన కన్నతల్లి, ఆ రాక్షసుడికి సహకరించింది.

### సినిమా కన్నీరు తెరిచింది.. ఈ నిజం రక్తం మరిగిస్తోంది..

సినిమాలో తల్లి చనిపోతుంటే పిల్లలు ఏడ్చిన ఏడుపు ప్రేక్షకుడి గుండెను పిండేసింది. కానీ ఇక్కడ, కీసరలో కన్నతల్లి ఎదురుగానే ఆ రెండేళ్ల బాలుడు ప్రాణభయంతో ఎంతగా విలవిల్లాడి ఉంటాడో ఊహిస్తేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. నమ్మిన భర్తను మోసం చేయడమే కాకుండా, తను నవమాసాలు మోసి కన్న బిడ్డను ఇంత క్రూరంగా చంపడానికి ఆ తల్లికి చేతులెలా వచ్చాయనేది మింగుడుపడని ప్రశ్న. బిడ్డ చనిపోయిన తర్వాత ఏమీ తెలియనట్టుగా కిందపడిపోయాడని కట్టుకథలు అల్లి, ఆసుపత్రికి తీసుకెళ్లి డ్రామాలు ఆడింది. సినిమాలోని తల్లి పిల్లల జీవితాలను బాగుచేయడానికి తపన పడితే, ఈ కలియుగ తల్లి మాత్రం తన స్వార్థం కోసం ఒక పచ్చని ప్రాణాన్ని బలితీసుకుంది.

### సమాజం ఎటు పోతోంది.?

ఈ ఘటన కేవలం ఒక హత్య కేసు మాత్రమే కాదు, సమాజంలో నైతిక విలువలు ఎంతలా దిగజారిపోతున్నాయో చెప్పడానికి ఒక పరాకాష్ట.
సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల ద్వారా పోలీసులు నిందితులను పట్టుకుని జైలుకు పంపారు. చట్టం వారికి ఎలాగూ కఠిన శిక్ష విధిస్తుంది. కానీ సమాజంలో మాతృమూర్తి స్థానానికి ఈ జ్యోతి లాంటి వాళ్లు తెచ్చిన మచ్చను ఏ చట్టం కడగగలదు? 'మాతృదేవోభవ' లాంటి కావ్యాలు నిలిచిన ఈ నేలపైనే.. ఇలాంటి కన్నప్రేమను ఖూనీ చేసే పిశాచాలు కూడా ఉండటం ఈ శతాబ్దపు అతిపెద్ద విషాదం.

# పవన్ కు కులం రంగు పులిమారు

**- ప్రత్యర్థి పార్టీపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విజయవాడలో జరిగిన ఓ ఘటనకు కులం రంగు పులిమి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేయడం, హోంమంత్రి వంగలపూడి అనిత మేకప్‌పై అవమానకరంగా మాట్లాడటం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళల మేకప్ గురించి మాట్లాడటానికి గొడ్డలి పార్టీ వారికి సిగ్గు అనిపించడం లేదని, పోలీసులపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇవన్నీ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కిష్టంశెట్టిపల్లెలో సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. వైసీపీ నేతలు అమరావతిపై కుట్ర చేయడానికే అక్కడికి వెళ్లారని, రాజధాని నిర్మాణాన్ని అడ్డుకునేందుకే రైతులను రెచ్చగొడుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. "గొడ్డలి పార్టీ నిరంతరం కుట్రలు చేస్తూనే ఉంది. బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లు రాబందుల్లా వేచి ఉన్నాయి. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత ఆ పార్టీకి లేదు. దేవాలయాలపై దాడులు చేసిన వాళ్లే ఇప్పుడు గుళ్లకు వెళ్లి నాటకాలు ఆడుతున్నారు. వాళ్లవి పూర్తిగా క్రిమినల్ పాలిటిక్స్. ఇలాంటి వ్యక్తులతో ఆడబిడ్డలకు, సమాజానికి రక్షణ లేదు. వారు చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బాగు చేయడానికి సుదీర్ఘ సమయం పడుతోంది" అని అన్నారు.గత పాలనలో రూ.10 లక్షల కోట్ల అప్పులు, వ్యవస్థల విధ్వంసంతో రాష్ట్రం నలిగిపోయిందని, ఇప్పుడు బీజేపీ, జనసేన, టీడీపీ కూటమిగా రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత కూడా తనపైనే ఉందని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పునరావాసం కింద రైతులకు రూ.300 కోట్లు అందించామని, త్వరలోనే మరో రూ.600 కోట్లు విడుదల చేస్తామన్నారు. వెలిగొండతో రెండు దశల్లో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. "నదుల అనుసంధానమే రాష్ట్రాలకు శ్రీరామరక్ష. గోదావరి నుంచి కావేరి వరకు నీటిని తీసుకెళ్లి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం. ఈ విషయంలో ఎవరికీ కడుపు ఉబ్బరం అవసరం లేదు. రైతు ప్రయోజనాలే ముఖ్యం" అని సీఎం స్పష్టం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, రామాయపట్నం పోర్టును పూర్తి చేసి పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డీబీవీ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి?

**- తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చారిత్రక ఒప్పందం అని రేవంత్ అంటున్నారని విమర్శ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు (చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్) జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని కానీ ఇప్పుడు ఏపీ సీఎం తన 'శిష్యుడు' రేవంత్ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును తీసుకురావడం జరుగుతోందని ఆరోపించారు. ఆర్డీఎస్‌కు స్పష్టమైన నీటి కేటాయింపులు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించిన హరీష్ రావు రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ సగటున 4 టీఎంసీలు మాత్రమే తెచ్చుకుంటే, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు."మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నాం. ఇంకా 138 టీఎంసీలు రావాలి. రేవంత్ రెడ్డి తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావద్దు" అని వ్యాఖ్యానించారు.

# టీఎన్‌సీసీ కొత్త అధ్యక్షుడిగా మాణికం ఠాకూర్

**- ప్రస్తుత అధ్యక్షుడు సెల్వపెరుంతగైపై ఏఐసీసీ వేటు**



చెన్నై (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) నూతన అధ్యక్షుడిగా విరుదునగర్ లోక్‌సభ ఎంపీ బి. మాణికం ఠాకూర్‌ను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నియమించింది. 2024 ఫిబ్రవరి నుంచి ఈ పదవిలో కొనసాగుతున్న కె. సెల్వపెరుంతగై స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)తో పొత్తును మరింత బలోపేతం చేసే వ్యూహంలో భాగంగానే ఈ నియామకం జరిగినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. సెల్వపెరుంతగై డీఎంకే పట్ల సానుకూల ధోరణితో ఉన్నారనే అభిప్రాయం పార్టీలో ఉండగా, మాణికం ఠాకూర్ ఆది నుంచి టీవీకేతో సన్నిహిత సంబంధాలను కోరుకుంటున్నారు. డీఎంకేతో పొత్తును ఆయన గతంలో బహిరంగంగానే వ్యతిరేకించారు.ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్, 27 స్థానాల్లో బరిలోకి దిగి కేవలం 5 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఎన్నికల ఫలితాల అనంతరం డీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చిన కాంగ్రెస్, అధికార టీవీకేతో జతకట్టింది. ఈ క్రమంలో ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులను కూడా దక్కించుకుంది. ప్రస్తుతం లోక్‌సభలో కాంగ్రెస్ విప్‌గా వ్యవహరిస్తున్న మాణికం ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాజా నియామకం పట్ల, టీవీకే మద్దతుతో రాజ్యసభ ఎంపీ అయిన ప్రవీణ్ చక్రవర్తి హర్షం వ్యక్తం చేశారు. మాణికం ఠాకూర్ నాయకత్వంలో తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పునర్నిర్మితమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588